



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 191 | తూర్పుగోదావరి జిల్లా | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 03 ఏప్రియల్ 2026 | పేజీలు : 12 | వెల : 2/-





# ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరింది

## అమరావతి ఇక అన్‌స్టాపబుల్.. అజరామరం - అమరావతి బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మకమం : సీఎం చంద్రబాబు

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

అమరావతి బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మకమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిందని చెప్పారు. అమరావతికి లభించిన ఈ గౌరవం ప్రతీ ఆంధ్రుడికీ గర్వకారణమన్నారు. అమరావతి ప్రస్థానంలో ప్రతి అడుగులో ప్రధాని మోదీ అండగా నిలిచారని తెలిపారు. రాజధాని రైతులు చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివని, ఈ విజయం వారికే అంకితమన్నారు. అమరావతే ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని చెప్పారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై ఉద్ధండరాయునిపాలెంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. సతీసమేతంగా వెళ్లిన సీఎం చంద్రబాబుకు అక్కడి రైతులు, మహిళలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఉద్ధండరాయునిపాలెంలో శంకుస్థాపన శిలాఫలకాన్ని సీఎం పరిశీలించారు. అమరావతిలో పవిత్ర నీరు, మట్టి ప్రదేశం వద్ద చంద్రబాబు మోకరిల్లారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అమరావతికి వచ్చింది తాత్కాలిక ఇబ్బందులేనని, ఇక అపజయం లేదని అన్నారు. "రైతుల ఐకమత్యమే అమరావతిని గెలిపించింది. ప్రపంచంలోనే ఉత్తమ రాజధానిగా అమరావతిని తయారు చేస్తాం. తెలుగు జాతి గౌరవం, గుండె అమరావతి. వైకాపాకి ఇంకా జ్ఞానోదయం కలగలేదు. వైకాపా పీడ రాష్ట్రానికి విరగడ కావాలి. మావిగన్ అంటూ జగన్ కొత్త పదం తీసుకొచ్చారు. మావిగన్ అంటే ఏంటో డిక్షనరీలో చూశాను. నాకెక్కడా దాని అర్థం దొరకలేదు. అమరావతిని చంపాలనుకున్న వైకాపా.. బాగుపడే సమస్యే లేదు. వాకౌట్ చేసిన వైకాపాను.. ప్రజలు బ్లాకౌట్ చేయాలి. వైకాపా చేసినంత నీతిమాలిన రాజకీయం ఎప్పుడూ చూడలేదు. అమరావతి, విశాఖ, తిరుపతి ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా మాట ఇస్తున్నా.

అమరావతి ఇక అన్‌స్టాపబుల్.. అజరామరం.

అమరావతికి ఘనమైన చరిత్ర ఉంది. వైకాపా మినహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలూ బిల్లుకు మద్దతిచ్చాయి. అమరావతితో నాకు చాలా ఎమోషన్ ఉంది. కుట్రలు, విధ్వంసకర పరిస్థితులను ఎదుర్కొని రాజధాని సంపాదించుకున్నాం. జగన్ మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట ఆడారు. రాజధానికి 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. ఇది రాజధాని కాదు.. ప్రజల ఆత్మగౌరవానికి చిహ్నం. కుట్రలు, విధ్వంసకర పరిస్థితుల్లో రాజధాని సంపాదించుకున్నాం. అమరావతికి గెలుపే తెలుసు.. ఓటమి అంటే ఏమిటో తెలియదు. మీ ఐకమత్యంతో రాజధానిని గెలుచుకున్నాం. అమరావతి చరిత్రలో మీ ప్రతాపం, పట్టుదల చూపించారు. చరిత్ర ఉన్నంతవరకు అమరావతి ఉంటుంది" అని చంద్రబాబు అన్నారు.

---

ఏపీ శాసనమండలి మాజీ ఛైర్మన్

## షరీఫ్ సంచలన వ్యాఖ్యలు



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : శాసన మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైకాపా హయాంలో 3 రాజధానుల బిల్లు సమయంలో చోటు చేసుకున్న పరిణామాలపై ఆయన నోరువిప్పారు. కెమెరాలు కట్ చేశాక జరిగిన పరిణామాలపై తొలిసారి మాట్లాడారు. "నాడు ఓ మంత్రి నాపై చేయి చేసుకున్నారు. మరో మంత్రి నన్ను దూషిస్తూ.. నా పుట్టుకను నిందించారు. సిబ్బందిని నా దగ్గరకు రాకుండా వైకాపా సభ్యులు అడ్డుపడ్డారు. వైకాపా సభ్యులంతా

మిగతా .. 2లో..

---

## ఈ విజయం అమరావతి రైతులదే

### మంత్రి నారా లోకేష్



దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ : ఎన్నికలకు ముందు ఏకైక రాజధాని అమరావతి అని చెప్పిన జగన్.. గెలిచిన ఆర్నెల్లలో మూడు రాజధానుల పేరిట డ్రామా చేశారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రపంచంలో మూడు రాజధానుల విధానం ఎక్కడా విజయవంతం కాలేదని చెప్పారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలంతా కలిసి హైదరాబాద్‌ను నిర్మించుకున్నారని, అయితే, రాజధాని లేకుండా ఏపీని విభజించారని అన్నారు. "రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని అమరావతిని ఎంపిక చేశాం. 2014లో వైకాపా సహా అన్ని పార్టీలూ

మిగతా .. 2లో..

---

## ఇకపై రాజధాని అమరావతి అజేయం

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ : అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం శుభపరిణామమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజలంతా సంబరాలు చేసుకునే సమయం వచ్చిందన్నారు. "ఇకపై రాజధాని అమరావతి అజేయం. బిల్లుకు మద్దతు పలికిన పార్టీలు, ఎంపీలకు కృతజ్ఞతలు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు. ఎవరో వచ్చి ఏదో చేస్తారనే అపోహలను ప్రజలు విడిచి పెట్టాలి. రాజధాని అంటే ఇష్టం లేనివాళ్ల మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

---

## దుస్సాహసానికి పాల్పడితే..

### పాకిస్థాన్‌కు రాజ్‌నాథ్ హెచ్చరిక



విశ్వం వాయిస్ న్యూస్ : ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్థాన్‌ను భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ పరోక్షంగా హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా చేసుకొని పొరుగుదేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందన్నారు. కేరళలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఉగ్ర చర్యలపై గతంలో దీటుగా బదులిచ్చిన విషయాన్ని

మిగతా .. 2లో..

---

రెండు మూడు వారాల్లో

## ఇరాన్‌పై అతి భీకర దాడులు

### ట్రంప్ కీలక ప్రకటన



విశ్వం వాయిస్ న్యూస్ : ఇరాన్‌తో కొనసాగుతోన్న యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. రానున్న రెండు, మూడు వారాల్లో ఆ దేశంపై భీకర దాడులు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇరాన్ కీలక నాయకత్వం అంతమైందని, ఆ దేశ నౌకాదళం, ఎయిర్‌ఫోర్స్ తుడిచిపెట్టుకు పోయాయన్నారు. ఇరాన్ తమతో ఒప్పందానికి రావాలని.. లేకపోతే ఆ దేశాన్ని రాతి యుగానికి తీసుకెళ్తామని హెచ్చరించారు. యుద్ధం ఇప్పట్లో

మిగతా .. 2లో..

---

జగన్‌కు.. రైతుల త్యాగాలు

## ఏం అర్థమవుతాయి

### హోం మంత్రి వంగలపూడి అనిత



అనకాపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ : "అమరావతి శాశ్వత రాజధానిగా మారుతున్న తరుణంలో జగన్ అక్కసు బయటపెడుతున్నారు. సొంత తల్లిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి, ఆస్తి విషయంలో చెల్లికి అన్యాయం చేసి కోర్టుకు ఎక్కిన జగన్‌ను అమరావతి రైతుల త్యాగాలు, ఉద్యమాలు ఏం కదిలిస్తాయి" అని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. అనకాపల్లి కలెక్టరేట్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. జగన్ పిచ్చి పరాకాష్ఠకు చేరిందని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు

మిగతా .. 2లో..

---

ప్రజారాజధానిగా

## అమరావతి

- అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- రైతుల త్యాగాలకు న్యాయం చేసిన చారిత్రాత్మక ఘట్టం
- 1600 రోజుల పోరాటం... రైతులు, మహిళల దీక్షకు గౌరవం
- మూడు రాజధానుల గందరగోళం... రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిన గత పాలన
- సీఎం చంద్రబాబు దూరదృష్టి... ప్రపంచ స్థాయి అమరావతి నిర్మాణం
- పీఎం మోదీ సంకల్పం... వికసిత్ ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాది



అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : అమరావతి చట్టబద్ధత బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ, ఇది రైతుల త్యాగాలకు న్యాయం చేసిన చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ప్రజారాజధాని


మిగతా .. 2లో..

---

మా ప్రభుత్వం వచ్చాక

## మీ అంతు చూస్తా

### మాజీ మంత్రి పేర్ని నాని



మచిలీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ : మాజీ మంత్రి పేర్ని నాని అధికారులను బెదిరించేలా వ్యవహరించారు. అక్రమ కట్టడాలను కూల్చేందుకు వెళ్లిన మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్, పోలీసులపై నోరుపారేసుకున్నారు. కొబ్బరితోటలో శ్రీపతి వెంకటచలంకి చెందిన అక్రమ కట్టడాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. దీంతో వారిపై పేర్నినాని ఇష్టానుసారం మాట్లాడారు. 'మా ప్రభుత్వం వచ్చాక మీ అంతు చూస్తాం. ఎక్కడికి వెళ్లినా వదలబోం' అంటూ బెదిరించారు.

---

అమెరికా అవమానపడేవరకు

## యుద్ధం ఇలాగే..

### ఇరాన్



విశ్వం వాయిస్ న్యూస్ : ఇరాన్ నౌకాదళం, వాయు సేన తీవ్రంగా బలహీన పడ్డాయని.. వారి నాయకత్వాన్ని తీవ్ర స్థాయిలో దెబ్బతీశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ సైన్యం స్పందించింది. తమ సైనిక సామర్థ్యాలు దెబ్బతినలేదని స్పష్టం చేసింది. అంతేకాదు అమెరికా అవమానానికి గురై, పశ్చాత్తాపపడి, లొంగిపోయే వరకు ఈ యుద్ధం కొనసాగుతుందని హెచ్చరించింది. ఈ మేరకు

మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

### ఏపీ శాసనమండలి మాజీ ఛైర్మన్

## షరీఫ్ సంచలన వ్యాఖ్యలు

నా మీదకు వచ్చారు. బెదిరింపులకు, ప్రలోభాలకు పాల్పడ్డారు. నా దగ్గర డబ్బు లేదు కాబట్టి.. బతుకుదెరువు చూపిస్తామని ప్రలోభ పెట్టారు. శాసనమండలినే రద్దు చేస్తామని బెదిరించారు. నాకున్న అధికారంతో 3 రాజధానుల బిల్లును ఆమోదించలేదు. ఎన్ని బెదిరింపులొచ్చినా.. ధర్మం వైపు నిలిచాను. ఇప్పుడు అమరావతిని రాజధానిగా చట్టం చేస్తుండటం సంతోషంగా ఉంది." అని షరీఫ్ పేర్కొన్నారు.

### రెండు మూడు వారాల్లో

## ఇరాన్‌పై అతి భీకర దాడులు

ఆగే పరిస్థితి లేదని, ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ కొనసాగుతోందన్నారు. ఇరాన్‌పై నిర్దేశించుకున్న అన్ని లక్ష్యాలను పూర్తి చేసే దిశగా తాము ముందుకుసాగుతున్నామని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధంలో ఇరాన్ భారీగా నష్టపోయిందన్నారు. వారి సైనిక సామర్థ్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని తెలిపారు. ఆ దేశంలోని కీలక నాయకత్వాన్ని తొలగించామని పేర్కొన్నారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగిఉండేందుకు వీలులేదని పునరుద్ఘాటించారు. ఇరాన్ చమురును లక్ష్యంగా చేసుకొని ఇప్పటివరకు తాము దాడి చేయలేదని ట్రంప్ పేర్కొన్నారు. కానీ, అవసరమైతే తాము వాటిని కూడా లక్ష్యంగా చేసుకుంటామని హెచ్చరించారు. అమెరికా భద్రత కోసమే ఈ 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని ప్రారంభించామని వ్యాఖ్యానించారు. యూఎస్‌ను అంతం చేయాలని ఇరాన్ కోరుకుంటోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఇరాన్‌పై యుద్ధాన్ని త్వరలోనే ముగిస్తామన్నట్లు ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. అమెరికా తన లక్ష్యాలను చేరుకుందని.. ఇది అతి త్వరలోనే ముగుస్తుందని అన్నారు. యుద్ధం నేపథ్యంలో ఇంధన ధరలు పెరగడంపై కూడా ఆయన మాట్లాడారు. ఇది తాత్కాలికమేనని అన్నారు.

**హర్మూజ్ అవసరం లేదు..**

ఇంధన రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ జలసంధి నుంచి వచ్చే చమురుపై యూఎస్ ఆధారపడటం లేదని.. భవిష్యత్తులో కూడా దాని అవసరం ఉండదన్నారు. దీనిపై ఆధారపడిన దేశాలే.. ధైర్యాన్ని కూడగట్టుకొని జలసంధిని చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇరాన్ ప్రతీకార దాడులతో విరుచుకుపడుతున్న గల్ఫ్ దేశాలకు అండగా ఉంటామని ట్రంప్ పేర్కొన్నారు. తమ మిత్ర దేశాలకు ఎలాంటి హాని జరగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు.

## దుస్సాహసానికి పాల్పడితే..

గుర్తుచేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ దాడి జరిగి ఏడాది పూర్తవుతున్న వేళ రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. "ప్రస్తుత పరిస్థితుల్లో మన పొరుగు దేశం ఏవైనా కవ్వింపు చర్యలకు పాల్పడవచ్చు. ఒకవేళ అదే జరిగితే.. భారత ప్రతిస్పందన ఊహించని రీతిలో, నిర్ణయాత్మకంగా ఉంటుంది. ఉరి సెక్టార్ దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్రవాద చర్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది" అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

### జగన్‌కు.. రైతుల త్యాగాలు

## ఏం అర్థమవుతాయి

ఒకలాగా.. లేనప్పుడు మరోలా మాట్లాడటం.. ఆయనకే చెల్లుతుందన్నారు. నాడు మూడు రాజధానులు అంటూ నాటకాలు ఆడారని.. నేడు 'మావిగన్' పేరుతో రాజధాని పెట్టాలని మాట్లాడటం చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. అమరావతిపై పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును కనీస జ్ఞానం లేకుండా తప్పుపడుతూ తాను అధికారంలోకి వస్తే ఏదో చేస్తామని చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు. అమరావతి తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు 11 మందితో అసెంబ్లీకి వచ్చి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అప్పుడు రాజధానిగా 'మావిగన్' అని పెడతారో, లేదా 'మావిగొడ్డలి' అని పెడతారో ఎందుకు చెప్పలేదన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. చిత్తశుద్ధి ఉంటే అమరావతికి మద్దతు తెలపాలన్నారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి నోట ఇలాంటి మాటలు రావడం దౌర్భాగ్యమన్నారు. అమరావతి శాతవాహనుల కాలం నుంచి ఎంతో ప్రసిద్ధి చెందిందని, ఈ ప్రాంతాన్ని రాజధానిగా స్వాగతించడం మాని.. విద్దూరంగా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు.

## ప్రజారాజధానిగా అమరావతి

అమరావతి కోసం 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని ఇచ్చి దేశంలోనే అరుదైన ఉదాహరణగా నిలిచారని తెలిపారు. 1600 రోజుల పాటు నిరంతర పోరాటం చేసిన రైతులు, మహిళల ఉద్యమానికి ఆయన సెల్యూట్ చేస్తూ, ఉద్యమ సమయంలో మహిళలను సైతం వదలకుండా జరిగిన దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని తీవ్రంగా ఖండించారు. గత 12 ఏళ్లుగా రాజధానిపై కొనసాగిన అస్పష్టత రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులపై తీవ్ర ప్రభావం చూపిందని, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని రాజధాని లేకుండా చేసిన గత ప్రభుత్వ విధానాలను ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు వైసీపీ అమరావతికి మద్దతు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిన వైఖరిని ప్రజలు గట్టిగా ఎదుర్కొన్నారని, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించే కుట్రలను ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో అమరావతి ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చెందేందుకు పునాది పడిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్పం రాష్ట్ర అభివృద్ధికి బలమైన దిశను చూపుతోందని తెలిపారు. అమరావతి కేవలం రాజధాని మాత్రమే కాదని, ఇది ఐదుకోట్ల ఆంధ్రుల గుండెచప్పుడు, రైతుల త్యాగాలకు ప్రతీక అని స్పష్టం చేశారు. రాజధానిపై ఎమ్మెల్యే జగన్ వక్రబుద్ధి ఎప్పటికీ మారదని, రాష్ట్రానికి న్యాయం చేస్తారనే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శిస్తూ, 'మావిగన్' వంటి ప్రతిపాదనలు ఆయన చంచల వైఖరికి నిదర్శనమని అన్నారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం గత ప్రభుత్వ వైఫల్యాలకు గట్టి సమాధానంగా నిలిచిందని పేర్కొన్నారు. అమరావతి గ్రామాలైన తుళ్లూరు, వెంకటపాలెం, మందడం, వెలగపూడి తదితర ప్రాంతాల్లో రైతులు, మహిళలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకోవడం ప్రజల ఆనందానికి నిదర్శనమని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి సువర్ణ భవిష్యత్ అందిస్తుందని, అమరావతి నిత్యశాశ్వత రాజధానిగా నిలుస్తుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు.

### అమెరికా అవమానపడేవరకు

## యుద్ధం ఇలాగే..

ఇరాన్ మిలిటరీ కమాండ్ ప్రధాన కేంద్రం అధికార ప్రతినిధి చేసిన ప్రకటనను అక్కడి అధికారిక మీడియా ప్రసారం చేసింది. తమ దేశ సైనిక బలం, విస్తృతమైన వ్యూహాత్మక సామర్థ్యాల గురించి అమెరికా నిఘా వర్గాలకు పూర్తిస్థాయి సమాచారం లేదని ఇరాన్ పేర్కొంది. వ్యూహాత్మక క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే డ్రోన్లు, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలు, ప్రత్యేక ఆయుధాల ఉత్పత్తి కేంద్రాలతోపాటు సైనిక మౌలిక సదుపాయాలు ధ్వంసం చేశామన్న ట్రంప్ వాదనలను ఖండించింది. మరోవైపు, ఇరాన్‌ను రాతి యుగంలోకి పంపిస్తామని అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపైనా స్పందించింది. రాతియుగం నాటి నేరాలను ఆధునిక యుగానికి అమెరికా తీసుకొస్తోందని.. చిన్నారుల హత్యలు, మానవత్వానికి మచ్చ తెచ్చే నేరాలను ఆధునిక ప్రపంచంలోకి తెస్తోందని దుయ్యబట్టింది.

**భారత మిత్రులు సురక్షితంగానే..**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత మిత్రులు సురక్షితంగానే ఉన్నారని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని పేర్కొంది. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. అంతకుముందు హర్మూజ్ భవిష్యత్తును ఇరాన్, ఒమన్ మాత్రమే నిర్ణయిస్తాయని దక్షిణాఫ్రికాలోని ఇరాన్ రాయబార కార్యాలయం తెలిపింది. దక్షిణాఫ్రికా పౌరులు సురక్షితమేనని పేర్కొంటూ పోస్టు చేయగా.. భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం రీట్వీట్ చేస్తూ భారత మిత్రులు సురక్షితమేనని పేర్కొంది.

## ఈ విజయం అమరావతి రైతులదే

దీనికి అంగీకరించాయి. రాజధాని కోసం 58 రోజుల్లో 35 వేల ఎకరాల భూమిని రైతులు ఇచ్చారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులను, మహిళలను దారుణంగా హింసించారు. రైతులు 1,600 రోజులకుపైగా పోరాడారు. ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుందని గత ఎన్నికల్లో మళ్లీ చెప్పాం. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో ప్రజలు విజయాన్ని కట్టబెట్టారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విశాఖ ఎంపీ గెలిచారు. జగన్ చెప్పిన ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌లోనే మా ఎంపీ గెలిచారు. ప్రజలంతా అమరావతే ఏకైక రాజధాని అని మద్దతు పలికారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందేందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. బిల్లుకు ఒక్క పార్టీ మినహా అన్ని పార్టీలూ మద్దతు తెలిపాయి. ఈ విజయం అమరావతి రైతులదే" అని లోకేశ్ అన్నారు.

## అమరావతి రైతులకు సెల్యూట్..

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భావోద్వేగం



రాజధాని అమరావతి బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహననాయుడు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు, మహిళలకు పార్లమెంటు సాక్షిగా సెల్యూట్ చేస్తున్నానని ప్రకటించారు. 29 వేల మంది రైతులు విశాల హృదయంతో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణానికి భూములు త్యాగం చేశారని రామ్మోహన్ నాయుడు కొనియాడారు. బుధవారం లోక్ సభ ఆమోదించిన అమరావతి బిల్లును రాజ్యసభలో గురువారం ప్రవేశపెట్టారు. రాజ్యసభలో అమరావతిపై ప్రవేశపెట్టిన బిల్లుపై ఆసక్తికర చర్చ కొనసాగింది. వైసీపీ మినహా మిగిలిన అన్ని పార్టీలు బిల్లును సమర్థించాయి. జాతీయ పార్టీలు అయిన బీజేపీ, కాంగ్రెస్ సైతం చర్చలో పాలుపంచుకున్నాయి. కేంద్రం తరపున టీడీపీకి చెందిన మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. రాజధాని అమరావతి కోసం భూములను త్యాగం చేసి, ఎన్నో ఏళ్లుగా సాగిన పోరాటంలో దృఢంగా నిలబడిన రైతులు, మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. అమరావతి బిల్లును తెలుగు ప్రజలంతా గర్వంగా భావిస్తున్నారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మారిందని.. ఈ రోజు ఆ లోటు భర్తీ అయిందని ఆనందం వ్యక్తం చేశారు. ఏపీ విభజన జరిగిన తీరుకు తాము వ్యతిరేకమని.. రాజధాని బిల్లు ఎందుకు తెచ్చారనేది అందరూ తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్నప్పటికీ ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని రామ్మోహన్ నాయుడు తెలిపారు. మాజీ ప్రధాని వాజపేయి హయాంలో మూడు రాష్ట్రాల విభజన జరిగిందని, ఆ సమయంలో ఎలాంటి ఇబ్బందులూ రాలేదన్నారు. ఏపీ విభజన సమయంలో రాజధాని లేకుండా వదిలేయడంతోనే సమస్య మొదలైందన్నారు. ఆ సమయంలో రాష్ట్రానికి రూ.16 వేల కోట్ల రెవెన్యూ లోటు ఉందని చెప్పుకొచ్చారు. 2019 నుంచి 2024 వరకు ఏపీలో చీకటి రోజులు రాజ్యమేలాయని కేంద్రమంత్రి విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో గందరగోళం సృష్టించారని, రాజధాని కోసం ఉద్యమించిన రైతులను తీవ్రంగా హింసించారని కేంద్ర మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు, గర్భిణులపైనా పోలీసులతో లాఠీ చార్జి చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నది తీరంలో అమరావతి నిర్మించాలనేది ఏపీ ప్రభుత్వ నిర్ణయమని, ఐకానిక్, వరల్డ్ క్లాస్ రాజధానిగా నిర్మాణం జరుగుతోందని కేంద్ర మంత్రి రాజ్యసభలో వివరించారు. ఇక ఈ చారిత్రక చర్చను టీడీపీ యువనేత, మంత్రి లోకేశ్ రాజ్యసభ గ్యాలరీ నుంచి వీక్షించారు. ఆయనతోపాటు టీడీపీకి చెందిన లోక్ సభ సభ్యులు అంతా గ్యాలరీలో కూర్చుని చర్చను చూశారు.

### ఎమ్మెల్యే అరవిందబాబు ఎపిసోడ్..

## సీఎం సీరియస్ వార్నింగ్!



పల్నాడు జిల్లా నరసారావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు ప్రవర్తనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తన అనుచరుడికి కాంట్రాక్టు ఉద్యోగంలో నియమించే విషయమై పల్నాడు జిల్లా ఎస్పీ ఆఫీసులో ఎమ్మెల్యే రచ్చ చేయడాన్ని ముఖ్యమంత్రి సీరియస్ గా తీసుకున్నారు. ఈ విషయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఫోన్ చేసినా ఎమ్మెల్యే వినిపించుకోకుండా గొడవ చేశారని ముఖ్యమంత్రికి నివేదిక అందిందని అంటున్నారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించేలా ఎమ్మెల్యే అరవిందబాబు వ్యవహరించారని భావిస్తూ, ఆయన కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ యంత్రాంగాన్ని సీఎం ఆదేశించారని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే అరవిందబాబు ఎపిసోడ్ టీడీపీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఒక చిన్న ఉద్యోగం విషయంలో ఎమ్మెల్యే అలా ప్రవర్తించడం సరికాదని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యే స్వయంగా ఎస్పీ కార్యాలయానికి వెళ్లడం, ఎస్పీతో గొడవ పెట్టుకోవడమే కాకుండా, ఐజీ స్థాయి అధికారి వచ్చి వివరణ ఇస్తున్నా లెక్క చేయకపోవడాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని అంటున్నారు. ఇది పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించడంగానే భావిస్తూ అరవింద బాబుకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని సీఎం ఆదేశించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక ఎస్పీ కార్యాలయంలో రచ్చకు దిగిన ఎమ్మెల్యే అరవిందబాబుతో మాట్లాడేందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రయత్నించినా, ఎమ్మెల్యే లెక్క చేయలేదన్న సమాచారంతో సీఎం చంద్రబాబు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారని చెబుతున్నారు. ఈ పరిణామాలతో షాక్ కు గురైన ఎమ్మెల్యే అరవిందబాబు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాకు ఫోన్ చేసి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారని అంటున్నారు. అయితే అధినేత చంద్రబాబు ఆదేశాలతో ఫోన్ లో వివరణ తీసుకునేందుకు పల్లా సైతం అంగీకరించలేదని, పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చి వ్యక్తిగతంగా వివరణ ఇవ్వాలని సూచించినట్లు చెబుతున్నారు. ఎమ్మెల్యే అరవిందబాబు వ్యవహారంపై బుధవారమే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. మైండ్ కంట్రోల్ లో లేకపోవడం వల్లే ఇలాంటి ప్రవర్తనకు కారణమవుతోందని తీవ్రవ్యాఖ్యలు చేశారు. తిరుపతి జిల్లాలో పర్యటించిన సీఎం ఓ బహిరంగ సభలోనే ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ ఎమ్మెల్యే ఓ ఆఫీసుపై పడ్డాడు. ఎవరైనా మైండ్ కంట్రోల్ లో పెట్టుకోవాలి అంటూ తీవ్రవ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే అరవింద బాబు ప్రవర్తనపైనే సీఎం ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ప్రచారం జరగడంతో ఆయన నష్టనివారణకు దిగినట్లు చెబుతున్నారు. అయితే అప్పటికే ఎమ్మెల్యే అరవింద బాబు విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం సూచించారని అంటున్నారు. దీంతో ఎమ్మెల్యే విషయంలో పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే ఉత్కంఠ నెలకొంది. గతంలోనూ ఎమ్మెల్యేపై ఇటువంటి ఫిర్యాదులు ఉండటంతో అధిష్టానం సీరియస్ గా ఉన్నట్లు చెబుతున్నారు.

## నాపైన దాడి కుట్ర అతనిదే... : రఘురామ

తన మీద ఇస్మాయిల్, రాజేష్ ఖనాన్, మీసాల రాజు హింసకు ప్రేరేపించారు అని రఘురామ క్రిష్ణం రాజు ఆరోపిస్తున్నారు. శ్రీరామ నవమి రోజు అంటే మార్చి 27న ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ క్రిష్ణం రాజు పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆకివీడులోని శ్రీరామ ఆలయంలో పూజలు చేసేందుకు వెళ్ళారు. ఆ సమయంలో కొందరు వ్యక్తులు ఆయన పైన దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో రఘురామ తో పాటు పలువురు కూటమి నేతల మీద కూడా దాడి జరిగింది. దాంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. క్షణాలలో అది వైరల్ గా మారింది. ఏపీ డిప్యూటీ స్పీకర్ మీద దాడి అంటే మామూలు విషయం అయితే కాదు కదా. దాంతో సోషల్ మీడియా మెయిన్ స్ట్రీం మీడియా హోరెత్తింది. మరి ఆయన మీద ఎవరు దాడికి పాల్పడి ఉంటారు సూత్రధారులు ఎవరు అన్న చర్చ అయితే ఉంది. కానీ రఘురామ తనపైన దాడికి తెర వెనక సూత్రధారులు ఉన్నారని చెబుతూ ఆయనేనని ఒక పేరుని చెప్పడం ఇపుడు సంచలనం రేపుతోంది.

**హింసకు ప్రేరేపించారు :** తన మీద ఇస్మాయిల్, రాజేష్ ఖనాన్, మీసాల రాజు హింసకు ప్రేరేపించారు అని రఘురామ క్రిష్ణం రాజు ఆరోపిస్తున్నారు. ఇస్మాయిల్ అన్న ఆయన చర్చిని నడుపుతున్నాడని అతనితో పాటు ఆ ఇద్దరూ చేరి ఈ దాడికి స్కెచ్ గీశారని రఘురామ అంటున్నారు. స్థానికంగా ఆలయం కట్టుకుంటే ఇబ్బంది ఏమిటని ఆయన ప్రశ్నించారు. అయితే స్థానికంగా ఉన్న కుర్రాళ్ళను హింసకు ప్రేరేపించేలా చేసి బ్రెయిన్ వాష్ చేసింది ఈ ముగ్గురే అని రఘురామ అన్నారు.



**పీవీ సునీల్‌తో :** ఇక ఈ కేసులో మరో లింక్ ఉందని రఘురామ అంటున్నారు. ఈ ముగ్గురి కాల్ డేటా చూస్తే కనుక వారు మాజీ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ తో ఫోన్ లో ఎక్కువ సార్లు మాట్లాడారు అన్నది సమాచారం ఉందని రఘురామ క్రిష్ణం రాజు చెప్పడం విశేషం. కాల్ డేటా మొత్తం తీస్తే వీరి కుట్ర బయటపడుతుందని రఘురామ అంటున్నారు. దాడి చేసిన వారిని ప్రేరేపించిన వారిని అసలు వదిలే ప్రసక్తి లేదని రఘురామ స్పష్టం చేశారు. రామాలయం ఉన్న ప్లేస్ లో రామాలయం తిరిగి కడితే తప్పేంటి అని ఆయన ప్రశ్నించారు. ఇలా అభ్యంతరం వ్యక్తం చేయడమేంటని ఫైర్ అయ్యారు.

**పట్టు బిగించి మరీ :** తన మీద జరిగిన దాడిని చాలా ప్రతిష్టగా తీసుకున్నారు రఘురామ క్రిష్ణం రాజు. ఈ కేసులో పాత్ర ధారులనే కాదు సూత్ర ధారులను వదిలేది లేదని ఆయన అంటున్నారు. ఎవరు ఉన్నా కాల్ డేటా సాయంతో ముందుకు రప్పించి తీరుతామని అన్నారు. వారంతా దొరికేస్తారు అని ఆయన ధీమాగా చెప్పారు. మొత్తం మీద చూస్తే ట్రిపుల్ ఆర్ పట్టుదల మీద ఉన్నారు. మరి రఘురామ చేసిన ఈ కామెంట్స్ మీద అవతల వారు ఎలా రియాక్ట్ అవుతారో చూడాల్సి ఉంది.

## ఇరాన్‌లో సాధించాల్సింది ఏముంది?

### ఆస్ట్రేలియా ప్రధాని

**విశ్వం వాయిస్ న్యూస్ :** ఇరాన్‌పై అమెరికా– ఇజ్రాయెల్ కొనసాగిస్తోన్న యుద్ధం గురించి ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో ఇంకా సాధించాల్సింది ఏముందని ప్రశ్నించారు. యుద్ధం ముగింపు ఎలా ఉంటుందనే దానిపై స్పష్టత ఉండాలన్నారు. నేషనల్ ప్రెస్ క్లబ్‌లో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదు, దాని పొరుగుదేశాలకు హాని కలగకుండా ఉండేందుకు ఆ దేశ సైనిక సామర్థ్యాలను తగ్గించాలనే ప్రాథమిక లక్ష్యాలకు అమెరికాకు తాముకూడా మద్దతిచ్చినట్లు అల్బనీస్ తెలిపారు. యుద్ధంలో ఆ లక్ష్యాలు నెరవేరాయన్నారు. అయినా.. యుద్ధం కొనసాగించడానికి ఇంకా అక్కడ సాధించాల్సింది ఏముందని ఆయన ప్రశ్నించారు. యుద్ధం ముగింపు ఎలా ఉంటుందనే దానిపై స్పష్టత లేదన్నారు. ఈ సంక్షోభం ఎంతకాలం కొనసాగితే.. ప్రపంచ ఆర్థికవ్యవస్థపై దాని ప్రభావం అంత తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందనే ప్రశ్నకు.. ఇది ప్రారంభమవడానికి ముందు తమను ఎవరూ సంప్రదించలేదని అల్బనీస్ బదులిచ్చారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు. దీనికి ముందు అల్బనీస్ చేసిన మరో ప్రసంగంలో.. రానున్న నెలలు మరింత క్లిష్టంగా ఉండవచ్చని హెచ్చరించారు. ఈ యుద్ధంలో ఆస్ట్రేలియా భాగస్వామ్యం కాదన్నారు. కానీ, దీనివల్ల తాము అధిక మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు.

## ఎడిటర్ వాయిస్

# జగన్ 'మావిగన్'.. చంద్రబాబు ఫస్ట్ రియాక్షన్

రాజధాని అమరావతి పేరు ఉచ్చరించడానికి కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ కు మనసొప్పడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. అమరావతిపై నిత్యం విషం కక్కడమే జగన్ నైజమని, అమరావతి అంటేనే అతడికి కంపరం పట్టుకుంటుందని సీఎం చంద్రబాబు విమర్శించారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం లభించిన సందర్భాన్ని చారిత్రక విజయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. కూటమి నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మాజీ సీఎం జగన్‌పై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

రాజధాని బిల్లును ఆమోదించిన కేంద్రానికి ప్రతిఒక్కరూ ధన్యవాదాలు తెలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పెద్ద ఎత్తున సెలబ్రేట్ చేసుకోవాలని సూచించారు. తాను మధ్యాహ్నం ఉద్దండరాయునిపాలెంలో జరిగే సంబరాల్లో పాల్గొంటానని చంద్రబాబు వెల్లడించారు. మా రాజధాని అమరావతి అన్న భావన ప్రతి ఒక్కరికీ రావాలని చంద్రబాబు సూచించారు. రాజధాని బిల్లు పాస్ అయినందున ఈ రోజు సాయంత్రం ప్రతి గ్రామంలో వేడుకలు నిర్వహించాలని కూటమి నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు.

కూటమి నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అమరావతికి బదులుగా మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి రాజధాని ప్రాంతంగా ప్రకటించాలని మాజీ సీఎం జగన్ ప్రతిపాదనలపై సీఎం ఘాటుగా స్పందించారు. అమరావతి ఏపీ ప్రజల సెంటిమెంటు అని పేర్కొన్నారు. ఐదేళ్ల పాటు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఇప్పుడు మావిగన్ అంటూ వింత పేర్లు పెడుతున్నారని ఆక్షేపించారు. ఇలాంటి ప్రతిపాదనలతో అమరావతిపై వారికి ఉన్న ద్వేషాన్ని బయటపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనూ రాజధానిలో ఉన్న ఎస్ఆర్ఎం కళాశాలకు "ఎస్ఆర్ఎం అమరావతి" అని పేరు ఉంటే అమరావతిని తీసేయాలని యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చారని చంద్రబాబు ఆరోపించారు.

అమరావతిపై జగన్ వైఖరి భవిష్యత్తులో కూడా మారదని నిన్నటితో మరోసారి స్పష్టమైందని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్లు మీకు మూడు రాజధానులా అంటూ అందరూ ఎగతాళి చేశారని, అమరావతి చట్టం ద్వారా ఏకైక రాజధాని అన్న గౌరవం దక్కిందని చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. మన రాజధానికి స్థిరత్వం దక్కేలా చేసిన



ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతిలో అభివృద్ధి సవ్యంగా జరగాలని ప్రతి ఒక్కరూ కోరుకోవాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

## క్రైం వాయిస్

# జీహాదీ వైపు ఎలా ఆకర్షితులయ్యారు?

### మిమ్మల్ని ఎవరు ప్రభావితం చేశారు?

### ఉగ్రమూలాల కేసుల నిందితుల్ని ప్రశ్నించిన దర్యాప్తు అధికారులు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉగ్రమూలాల కేసులో నిందితులైన విజయవాడ వాసులు మహమ్మద్ రహంతుల్లా షరీఫ్ (ఏ1), మహ్మద్ దానిష్ (ఏ2), మీర్జా సొహైల్ బేగ్ (ఏ3), హైదరాబాద్‌కు చెందిన సైదా బేగం (ఏ5), బళ్లారి నివాసి అబ్దుల్ సలామ్‌లను (ఏ11) కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం (సీఐ సెల్), విజయవాడ రెండో పట్టణ పోలీసులు మంగళవారం దాదాపు రెండున్నర గంటల పాటు విచారించారు. ఇటీవల అరెస్టైన వీరిని ఈ నెల 1 నుంచి 5వ తేదీ వరకూ పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించడంతో మంగళవారం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం నుంచి విజయవాడకు తీసుకొచ్చారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించిన అనంతరం టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి తరలించి ప్రశ్నించారు. నిందితుల వివరాలు, వారి కుటుంబ నేపథ్యం, జీహాదీ కార్యకలాపాల పట్ల ఆకర్షితులవడానికి దారితీసిన పరిస్థితులు? వారిని ఎవరు ప్రభావితం చేశారు? విదేశీ హ్యాండ్లర్లతో ఎలా పరిచయాలు ఏర్పడ్డాయి? అనే అంశాలపైన ఆరా తీశారు. నిందితులందర్నీ విడివిడిగా విచారించారు. వారి నుంచి వాంగ్మూలాలు నమోదు చేసుకున్నారు. బుధవారం నుంచి వారిని లోతుగా ప్రశ్నించనున్నారు. భారత్‌లో దాడులకు ఏమైనా ప్లాన్ వేశారా? బెన్ఎక్స్ గ్రూపులో ఇంకా ఎవరెవరు ఉన్నారు? అనే అంశాలపై ప్రశ్నించే అవకాశముంది.

# జబర్దస్త్ ఫేమ్ కొమురక్కపై దాడి



**బాలానగర్, విశ్వం వాయిస్ న్యూస్ :** అభిమానులమని నమ్మించి జబర్దస్త్ ఫేమ్ కొమురక్కపై ఎనిమిది మంది దాడి చేశారు. ఈ ఘటన కొమురక్క స్వగ్రామం మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం ఉడిత్యాలలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై లెనిన్ కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా బూర్గుల గ్రామ పరిధిలోని కాశిరెడ్డిగూడకు చెందిన శ్రీనాథ్.. కొమురక్క అసిస్టెంట్. ఉడిత్యాలలోని కొమురక్క ఇంట్లో గతంలో బంగారం చోరీకి గురైంది. ఈ విషయంలో శ్రీనాథ్‌ను నిలదీయగా.. నేరం అంగీకరించి, తిరిగి ఇస్తానని చెప్పాడు. ఎంతకూ ఇవ్వకపోవడంతో రెండు రోజుల కిందట కొమురక్క మరోసారి మందలించారు. మంగళవారం శ్రీనాథ్ స్వగ్రామంలోని స్నేహితులకు విషయం చెప్పాడు.

**పోలీసుల అదుపులో నిందితులు**

వంశీకృష్ణ, వికాస్, చంద్రశేఖర్, గోవా శివ, రామ్‌చరణ్, నరేష్, పోతుల శివ, కిశోర్ అదేరోజు రాత్రి 11 గంటలకు కొమురక్క ఇంటికొచ్చారు. తాము అభిమానులమని, ఫొటో దిగడానికి వచ్చామని నమ్మించారు. రామ్‌చరణ్ అనే వ్యక్తి దగ్గరకు వెళ్లి.. శ్రీనాథ్‌ను ఎందుకు తిట్టావని వాగ్వాదం పెట్టుకున్నాడు. ఈ క్రమంలో వంశీకృష్ణ రాయితో కొమురక్కపై దాడి చేస్తుండగా సోదరుడు యాదయ్య అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈలోపు ఇతడిపై వికాస్ రాయితో దాడి చేశాడు. చంద్రశేఖర్ కర్రతో కొమురక్క కుడి చేతిని గాయపర్చాడు. అదుపు చేయడానికి వచ్చిన గ్రామానికి చెందిన రామును రాళ్లతో కొట్టారు. ఎప్పటికైనా చంపుతామని బెదిరించారు. స్థానికులు పట్టుకునే ప్రయత్నం చేయగా.. నిందితులు ద్విచక్ర వాహనం వదిలేసి పరారయ్యారు. బుధవారం బాధితుల ఫిర్యాదు మేరకు ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### కళ్లలో కారం చల్లి.. కర్రలతో కొట్టి..

# కన్నతండ్రినే కడతేర్చాడు..



**జహీరాబాద్ అర్బన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భూమి అమ్మడం లేదనే కోపంతో కుమారుడు తండ్రి కళ్లలో కారం చల్లి ప్రాణం పోయే వరకు ఇనుప రాడ్డుతో కొట్టి హత్య చేసిన ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని భారత్‌నగర్‌లో బుధవారం చోటుచేసుకుంది. ఈ దారుణానికి తల్లీ, మేనత్త సహకరించడం మానవత్వాన్నే తలదించుకునేలా చేసింది. సీఐ శివలింగం తెలిపిన ప్రకారం... వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం భూచన్‌పల్లికి చెందిన తాజుద్దీన్(55) కొంతకాలంగా పట్టణంలోని భరత్‌నగర్‌లో నివాసం ఉంటూ కూలీ పనులు చేస్తుండేవారు. స్వగ్రామంలో తాజుద్దీన్ పేరిట ఉన్న నాలుగు ఎకరాల పొలం అమ్మకం విషయంలో కుమారుడు ఖాజా, భార్య బీపాషా, మృతుడి సోదరి రిజ్వానా బేగంకు గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే బుధవారం తల్లీ, మేనత్తతో కలిసి ఖాజా తండ్రిపై దాడికి దిగాడు. తాజుద్దీన్ ప్రతిఘటించడంతో ముందుగా కళ్లలో కారం చల్లి ఇనుప రాడ్డు, కర్రలతో విచక్షణ రహితంగా కొట్టాడు. తాజుద్దీన్ తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న సీఐ శివలింగం ఘటనా స్థలాన్ని పరిశీలించి హత్య ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. హత్యకు పాల్పడిన నిందితులు ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# వరుస బందోబస్తు విధులు..

### మనస్తాపంతో హోంగార్డు ఆత్మహత్య



**మహబూబ్‌నగర్, విశ్వం వాయిస్ న్యూస్ :** వరుస బందోబస్తు విధులు నిర్వహించాల్సి రావడంతో మనస్తాపం చెందిన హోంగార్డు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూరు మండలం నార్లాపూర్ పరిధిలోని చెంచుగూడెంకు చెందిన బయ్యన్న(45) కోడేరు పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్నారు. మూడు రోజుల కిందట చారకొండ మండలం శిర్సనగండ్ల సీతారామచంద్ర స్వామి ఆలయ ఉత్సవాల బందోబస్తు విధులకు వెళ్లారు. అక్కడ విధులు ముగించుకొని మంగళవారం సొంతూరు చేరుకున్నారు. అదేరోజు మళ్లీ సలేశ్వరం ఉత్సవాల బందోబస్తు విధులు కేటాయించినట్లు కోడేరు ఎస్సై ఆయనకు సమాచారం ఇచ్చారు. వెంటనే అచ్చంపేటకు వెళ్లి విధుల్లో చేరాలని సూచించారు. మంగళవారం అచ్చంపేటలో సలేశ్వరం జాతరలో విధుల్లో పాల్గొనే పోలీసులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన రాలేదు. విధులకు గైర్హాజరైనట్లు రికార్డుల్లో స్థానిక పోలీసు అధికారులు నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న బయ్యన్న బుధవారం సలేశ్వరం ఉత్సవాల విధులకు బయలుదేరి అచ్చంపేట సమీపంలోని పశువుల సంత నిర్వహించే ప్రాంతంలో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆయన్ను స్థానికుల సమాచారంతో పోలీసులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేస్తుండగానే బయ్యన్న మృతి చెందారు. తర్వాత మృతదేహాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. సలేశ్వరం జాతర విధులకు గైర్హాజరైనట్లు నమోదు చేయడంతో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సద్దాంహుస్సేన్ తెలిపారు. బయ్యన్న మొదటి భార్య మూడేళ్ల కిందట కుటుంబ తగాదాలతో ఆత్మహత్యకు పాల్పడగా... చెన్నమ్మను రెండో పెళ్లి చేసుకున్నారు. ఆమెకు ఒక కుమారుడు ఉన్నారు.

**ఆడియో వైరల్**

హోంగార్డు బయ్యన్న పురుగుల మందు తాగిన తర్వాత తన మిత్రుడొకరికి ఫోన్‌చేసి ఎస్సై కులం పేరిట, పరుష పదజాలంతో తిట్టారని, తన భార్య కూడా విన్నట్లు వివరించారు. ఇదే విషయమై రికార్డు చేసి ఎస్సైపై కేసు పెట్టాలని స్నేహితుడు సూచించగా... తనకు రికార్డు చేయడం రాదన్నారు. ఎక్కడున్నావని స్నేహితుడు అడిగితే బయట ఉన్నానని చెప్పి.. ఫోన్‌కట్ చేశాడు. వారిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఆడియో వైరల్‌గా మారింది. ఈ విషయమై కోడేరు ఎస్సైని వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# అంతర్రాష్ట్ర సైబర్ క్రైం ముఠా గుట్టురట్టు

### కేరళకు చెందిన నిందితుడి అరెస్టు

**నారాయణగూడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ వ్యక్తుల ఫొటోలను వాట్సప్ డీపీలుగా పెట్టుకొని, వారి పేరుతో మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును సైబర్ క్రైమ్ పోలీసులు రట్టు చేశారు. సుమారు రూ.1.20 కోట్ల భారీ మోసానికి పాల్పడిన కేసులో కేరళకు చెందిన ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ (సైబర్ క్రైమ్స్) అరవింద్‌బాబు తెలిపిన ప్రకారం... కేరళకు చెందిన హర్షద్, మీతలే పుతియోట్టిల్ అనాజ్, వజాయిల్ వలప్పిల్ హిబా ఫాతిమాలు దేశవ్యాప్తంగా 'మ్యూల్' బ్యాంక్ ఖాతాలను సేకరించి, మోసం ద్వారా సేకరించిన డబ్బును ఆయా ఖాతాల్లోకి మళ్లించుకొని విత్‌డ్రా చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇదిలా ఉండగా పూర్వ డీజీపీ మనవరాలికి ఓ కంపెనీ ఉంది. ఆమె కంపెనీ ఎకౌంటెంట్‌కు ఒక గుర్తుతెలియని నంబర్ నుంచి వాట్సప్ సందేశం వచ్చింది. దాని డీపీగా ఆమె ఫొటో, పేరు ఉండటంతో ఎకౌంటెంట్ తమ డైరెక్టర్ పంపిన సందేశమే అని నమ్మి నిందితులు సూచించిన బ్యాంక్ ఖాతాలకు రూ.1.20 కోట్లు బదిలీ చేశారు. ఆ తర్వాత మరిన్ని డబ్బులు పంపాలంటూ సందేశాలు రావడంతో అప్రమత్తమైన ఆయన.. యజమానురాలకి జరిగిన మోసం వివరించారు. ఆమె ఫిర్యాదుపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కేరళకు చెందిన నిందితుడు హర్షద్‌ను అరెస్టు చేశారు. మిగతా నిందితులు అనాజ్, హిబా ఫాతిమాల కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. గతంలో కేరళ, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల్లో నమోదైన మరో నాలుగు కేసుల్లో హర్షద్ ఉపయోగించిన సౌత్ ఇండియా బ్యాంక్ ఖాతాకు సంబంధం ఉన్నట్లు గుర్తించారు. తన బ్యాంక్ ఖాతాను నేరస్థులకు ఇచ్చినందుకు ఇతనికి రూ.10 లక్షల కమీషన్ దక్కినట్లు విచారణలో వెల్లడైంది.

### బాడీలో పేరుకుపోయిన

# ఫ్యాట్, కేలరీలను కరిగించే శొంఠి..



మనం వంటల్లో ఎక్కువగా అల్లం వాడుతుంటాం. దీని వల్ల ఎన్నో లాభాలు ఉంటాయి. అయితే, అల్లంలో తాజా అల్లం, శొంఠి రెండు రకాలు ఉంటాయి. రెండూ కూడా ఆరోగ్యానికి మంచివి. తాజా అల్లాన్ని ఎక్కువగా వంటలకి వాడితే శొంఠిని మాత్రం మనం ఎక్కువగా ఏవైనా పనులు చేసేందుకు వాడతాం. వీటిని వాడడం వల్ల కలిగే లాభాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. అల్లం అనేది మన వంటింట్లో ముఖ్యమైన పదార్థం. ఉదయం టీ చేయడం దగ్గర్నుంచీ వంటల వరకూ ఎన్నో రకాలుగా అల్లాన్ని వాడుతాం. దీనిని రుచి కోసమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వాడొచ్చు. తాజా అల్లాన్నే కాకుండా, ఎండిన అల్లాన్ని కూడా మన ఆరోగ్యప్రయోజనాలకి వాడొచ్చు. దీని గురించి న్యూట్రిషనిస్ట్ లిమా మహాజన్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోని షేర్ చేశారు. అందులోని వివరాలేంటో చూద్దాం. అసలు, ఈ శొంఠిని వాడడం వల్ల కలిగే లాభాలేంటో చూద్దాం.

శొంఠిని ఎలా, ఎప్పుడు తీసుకోవాలి?

న్యూట్రిషనిస్ట్ ప్రకారం, ఓ కప్పు వేడినీటిలో అరటీస్పూన్ పరిమాణంలో ఎండు అల్లం పొడి కలిపి తాగడం మంచిది. ఎక్కువ పరిమాణంలో తీసుకోవద్దు. అలా తీసుకుంటే వేడిచేస్తుంది. దీనిని ఎప్పుడైనా తీసుకోవచ్చు. అయితే, ఉదయాన్నే తీసుకుంటే మెటబాలిజం పెరిగి మైగ్రేన్స్, వికారం తగ్గుతుంది. భోజనం తర్వాత ఈ నీటిని తాగొచ్చు.

శొంఠితో మెటబాలిజం పెరిగి బరువు తగ్గడం

శొంఠితో తయారైన హెర్బల్ టీ తాగితే దాదాపు 90 నుంచి 110 కేలరీలు ఎక్కువగా బర్న్ అవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఉదయమే శొంఠిని తీసుకోవడం వల్ల శరీరంలోని కొవ్వు 10 శాతం కరుగుతుంది. కొన్ని వారాల పాటు శొంఠిని రెగ్యులర్?గా తీసుకుంటే కిలో నుంచి కిలోన్నర వరకూ బరువు తగ్గుతారు. కేలరీలు, ఫ్యాట్ కరుగుతుంది.

మైగ్రేన్, వికారం తగ్గడం

ఎండిన అల్లం బరువు తగ్గడానికి మాత్రమే కాకుండా, నొప్పి, వికారం తగ్గడానికి హెల్ప్ అవుతుంది. మైగ్రేన్స్, వికారం తగ్గించడంలో అల్లం హెల్ప్ అవుతుంది. ప్రెగ్నెన్సీలో సర్జరీ తర్వాత వచ్చే వికారాన్ని తగ్గించడంలో శొంఠి బాగా పనిచేస్తుంది.

శొంఠి ఎలా పనిచేస్తుంది?

అల్లం ఎండబెట్టినప్పుడు, దానిలో ఉండే జింజెరాల్స్ అనే మూలకాలు షోగోల్స్?గా మారతాయి.

షోగోల్స్ ఎక్కువగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా ఉంటాయి.

ఇవి బాడీలో వేడిని ఉత్పత్తి చేసి కేలరీలను బర్న్ చేస్తాయి.

అంతేకాకుండా బ్రౌన్ ఫ్యాట్ యాక్టివేట్ చేస్తాయి. కొవ్వుని కాల్చడంలో హెల్ప్ చేస్తాయి.

తాజా అల్లం కంటే ఎండిన అల్లాన్ని తీసుకుంటే మంచి బెనిఫిట్స్ అందుతాయి.

## హెల్త్ వాయిస్

# రాత్రి నిద్రకు ముందు గ్రీన్ టీ ఎప్పుడైనా తాగారా?

తెల్లారగానే వేడివేడిగా తేనీటిని తాగకపోతే మనసంతా అదోలా ఉంటుంది. కాస్త కాఫీ లేదా టీ ఏదో వేడిగా గొంతు తడిపితే ఎంతో హాయిగా ఉంటుంది. వీటికి బదులుగా ఉదయం గ్రీన్ టీని తాగారనుకోండి.. ఆ రోజంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటారని అంటున్నారు నిపుణులు..

గ్రీన్ టీ తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. అందుకే చాలా మంది తమ ఉదయం 'గ్రీన్ టీ' తో ప్రారంభిస్తారు. గ్రీన్ టీ తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు నయమవుతాయి. అయితే చాలా మంది ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఎప్పుడుపడితే అప్పుడు వేళాపాళా లేకుండా గ్రీన్ టీ తాగుతుంటారు. ఈ టీలలో గ్రీన్‌టీకి బాగా ప్రాచుర్యం లభిస్తోంది. ఇందులో ఎన్నో ఆరోగ్యదాయిక గుణాలున్నాయి. ఆహారం అరుగుదల బాగుంటుంది. మెదడు చురుకుగా పనిచేస్తుంది. వయసు మళ్లిన వారు కూడా చాలా ఉల్లాసంగా ఉంటారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు పగటి పూట కంటే రాత్రిపూట ఆహారం తినకుండా ఉండాలనుకుంటే, గ్రీన్ టీ తాగడం




మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల అనవసరంగా తినకుండా నిరోధించవచ్చు. అంతేకాకుండా ఎక్కువగా ఆహారం తినాలనే కోరికలను కూడా ఇది నివారిస్తుంది. వేడిగా ఈ పానీయంగా తాగడం వల్ల భోజనం అయిపోయిందని మెదడుకు సంకేతాలు అందుతాయి. దీనివల్ల స్వీట్లు, స్నాక్స్ లేదా ఇతర ఆహారాలు తినాలనే కోరిక క్రమంగా తగ్గుతుంది.

మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే, తక్కువ తినాలనుకుంటే రాత్రి భోజనానికి ముందు లేదా తర్వాత గ్రీన్ టీ తాగండి. ఇది బరువు తగ్గడంలో ఖచ్చితంగా సహాయపడుతుంది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం, 03 ఏప్రియల్ 2026




www.viswamvoice.com

అమరావతికి రాజ్యసభలో ఆమోదం..

# చరిత్రలో సువర్ణాధ్యాయం

## కూటమి నాయకులు ఆనందోత్సవాలు - ఆజాద్ చౌక్ వద్ద సంబరాలు







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాజ్యసభలోనూ ఆమోదం పొందడం సువర్ణాధ్యాయమని కూటమి నాయకులు అన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్ట బద్ధత కల్పించే బిల్లు రాజ్యసభలో ఆమోదం పట్ల కూటమి నాయకులు ఆజాద్ చౌక్ వద్ద సంబరాలు చేసుకున్నారు. రాజమండ్రిలో ఆనాడు అమరావతి రైతులు పాదయాత్ర చేసుకుంటూ వస్తుండగా వారిపై వాటర్ బాటిళు ,,... వాటర్ ప్యాకెట్లతో వైకాపా వారు ఎక్కడైతే దాడి చేశారో అదే ఆజాద్ చౌక్ లో బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుని... ఆనందాలు పంచుకున్నారు. అలాగే తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు దీపాలు వెలిగించి సంబరాలు చేశారు. అలాగే 42 డివిజన్లలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తమ ఇళ్ల వద్ద దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు, గౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు, జనసేన పార్టీ నగర ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వై శ్రీను, బీజేపీ నాయకులు అడబాల రామకృష్ణ, టీడీపీ జిల్లా మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ తదితరులు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ అమోదం పొందటంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంలో ఉన్నారు. వారంతా ఎంతో గర్వించే క్షణాలని, ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుందన్నారు. అమరావతికి చట్టబద్ధత లభించడం జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్నవారికి రాబోయే రోజుల్లో ప్రజలు గొప్ప గుణపాఠం నేర్పిస్తారన్నారు. అమరావతి అభివృద్ధికి బలమైన తోడ్పాటు అందిస్తూ, చట్టబద్ధత బిల్లును విజయవంతంగా ముందుకు తీసుకెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిందని, రాజధానిగా అమరావతిని సీఎం చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారని గుర్తు చేశారు. 2014లో అమరావతికి అందరూ మద్దతు తెలిపారని.. ఆనాడు జగన్ కూడా అమరావతికి మద్దతు పలికారని గుర్తు చేశారు. ఏపీ కోసం వేలాది మంది రైతులు తమ భూములు ఇచ్చారని, రాజధాని మార్చబోమన్న జగన్ మాటలు నమ్మి.. 2019లో వైసీపీని ప్రజలు గెలిపించారన్నారు. అధికారంలోకి వచ్చాక జగన్ మాట మార్చారని, వైసీపీ అధినేత నిర్వాకంతో రైతులు వేదనకు గురయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సంకెళ్లు వేశారని.. అక్రమ కేసులు పెట్టి వేధించారన్నారు. మహిళలను వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. 1631 రోజుల పాటు అమరావతి రైతులు ఉద్యమం చేశారని.. రాజధాని ప్రాంతంలో ఐదేళ్లపాటు 144 సెక్షన్ కొనసాగిందన్నారని గుర్తు చేశారు. రాజధానిపై వైసీపీ మూడు ముక్కలాట ఆడిందని.. అయితే వైసీపీ మూడు రాజధానులను ఏపీ ప్రజలు తిరస్కరించారని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. 2024లో అమరావతే ఏకైక రాజధాని అంటూ ప్రజలు తీర్పునిచ్చారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా లోక్ సభ, రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతకు మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అమరావతికి వైసీపీ మినహా దేశమంతా అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్ర ఏర్పాటుపై

# ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదు

**హజ్ కమిటీ చైర్మన్‌గా ధార్మిక పండితుల కోటాలో (సబ్ క్లాస్3)నుండి ఒక మత గురువును నియమించాలి**

**కూటమి ప్రభుత్వం హజ్ యాత్ర ఏర్పాట్లలో విఫలం - రాష్ట్ర హజ్ కమిటీ మాజీ డైరెక్టర్ ఇబదుల్లా ఖురేషి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ముస్లింలకు ఎంతో పవిత్ర మయిన హజ్ యాత్రకు సంబంధించిన మొదటి ఫ్లైట్ ఈనెల ఏప 18న గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి వెళ్ళవలసి ఉండగా ఇప్పటి వరకు హజ్ యత్రికులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయలేకపోవడం రాష్ట్ర హజ్ కమిటీ మాజీ డైరెక్టర్ ఇబదుల్లా ఖురేషి అసంతృప్తి వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో హజ్ యాత్ర కు 6 నెలలు ముందుగా నే గుంటూరులో నంబూరు మద్రాసా లో హజ్ యాత్ర కులకు అన్ని విధాలా వసతులు కల్పించి వారికీ మక్కా యాత్ర కు పంపిన ఘనత అప్పటి రాష్ట్ర హజ్ కమిటీ, వైసీపీ ప్రభుత్వానిదని ఆయన అన్నారు.కానీ కూటమి ప్రభుత్వం ఈ రోజు వరకు హజ్ యాత్ర కు కావలసిన ఏర్పాట్లు చేయడం లో విఫలం అయ్యిందని, హజ్ యత్రికులకు కేవలం 15 రోజు సమయం ఉందని, ఇప్పటి వరకు వసతి ఏర్పాటు గాని వారికీ , హజ్ యాత్ర అవగాహన సదస్సులు పై క్లారిటీ లేదని అన్నారు.మైనారిటీ శాఖ వెంటనే హజ్ యాత్ర ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇబదుల్లా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే తూర్పు గోదావరి జిల్లా కు చెందిన షేక్. నిజాం అనేవారు హజ్ కమిటీలో సెంట్రల్ గవర్నమెంట్ నిబంధనలకు విరుద్ధంగా మత గురువుల స్థానం లో టీడీపీ కార్యకర్తలను మత గురువు లని చూపుతూ కూటమి ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడంపై హై కోర్టులో కేసు వేయడం జరిగిందని, దానికి హై కోర్టు కూటమి ప్రభుత్వనికి మొట్టికాయలు వేసిన విషయం ముస్లిం సమాజనికి తెలిసిందేనని పేర్కొన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ యాక్ట్ ప్రకారం కొత్త కమిటీ జీవో ప్రకారం వారిలో ఒక మత గురువును హజ్ యాత్ర పట్ల హజ్ యత్రికులకు అవగాహనా కల్పించదగ్గ ధార్మిక పండితులను చైర్మన్ గా నియమించాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# అమరావతి గెలిచింది

**అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై కూటమి నాయకులు, కార్యకర్తల సంబరాలు**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** పదేళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. అంధకారపు విభజన గాయాలను మాన్పుతూ ఆంధ్రుల ఆశల రాజధాని అమరావతి నేడు అజరామరంగా నిలిచిందని కూటమి నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆదేశాల మేరకు అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో సవరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా పట్టణంలో కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి అక్కడ ఏర్పాటు చేసిన అఖండ జ్యోతిని వెలింగించి ప్రదర్శన చేశారు. ఆంధ్రుల రాజధాని అమరావతి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల జగనాసుర అరాచక పాలనలో మన రాజధానిని మూడు ముక్కలు చేసి, అణిచివేతకు గురిచేసి, రాజధాని లేని రాష్ట్రంగా మనల్ని ప్రపంచం ముందు తలదించుకునేలా చేశారన్నారు. కానీ, ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అడ్డంకులు సృష్టించినా ధర్మమే గెలిచిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం కృషితో, చంద్రబాబు అకుంఠిత దీక్షతో అమరావతికి పార్లమెంట్ సాక్షిగా పూర్తిస్థాయి చట్టబద్ధత లభించడం మనందరి చారిత్రాత్మక విజయంగా పేర్కొన్నారు. ఈ విజయం వెనుక అమరావతి రైతుల వెలకట్టలేని త్యాగం ఉందన్నారు. ఎన్నో కష్టాలకు ఓర్చి, లాఠీ దెబ్బలను భరించి, అవమానాలను తట్టుకుని వారు చేసిన పోరాటం నేడు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా, నవ్యాంధ్ర గడ్డపై సర్వతోముఖాభివృద్ధికి మన రాజధాని వేదిక కాబోతోందని ఆనందం వ్యక్తం చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తుంటే పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసిన వైసీపీ ని ప్రజలే బ్లాక్ అవుట్ చేస్తారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి లోకేష్ లకు ఈ సంధర్భంగా ధన్యవాదాలు తెలిపారు ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ప్రధాని మోదీ, ఈ బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు మండపేట నియోజకవర్గ ప్రజలు అందరీ తరుపున వారంతా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొడుతున్న

# డిప్యూటీ స్పీకర్ ఆర్ఆర్ఆర్‌ను పదవి నుంచి తొలగించాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ్యాంగంపై ప్రమాణం చేసి బాధ్యతాయుతమైన పదవిలో ఉండి కుల, మత విద్వేషాలను రెచ్చ గొడుతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ను పదవి నుంచి ప్రభుత్వం తొలగించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పట్నాల విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ ల వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల గౌరవ సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులపై ఇచ్చిన తీర్పు ను తీవ్రంగా ఖండించారు.దళితుడి ఏ మతం స్వీకరించినా సమాజం తనిని చూసే దృష్టి మారిందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం మనిషి ఏ మతం అయినా పాటించవచునని,అది ఈ రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. 1950 లో సిక్కు మతం తీసుకున్న దళితులకు ఎస్సీ హోదా కల్పించారని, 1990లో బౌద్ధమతం తీసుకున్న దళితులకు ఎస్సీ హోదా కల్పించారని వివరించారు. బౌద్ధులకు, సిక్కులకు ఎస్సీ హోదా కల్పించినట్లే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే విధంగా పార్లమెంటులో చట్టాన్ని తీసుకురావాలని కోరారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఆకివీడు గ్రామం పెద్దపేటలో వివాదాస్పద ప్రాంతంలో గతంలో దళితులు గొంతాలమ్మ పండుగ చేసుకొనేవారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆకివీడు దళితుల మనోభావాలను గౌరవిస్తూ గొంతాలమ్మ గుడి ని రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. గొంతాలమ్మ గుడి ప్రాంతాన్ని రాములవారి గుడి అని లేని పోని అపోహలు సృష్టించడమే కాకుండా ఆ ప్రాంతంలో ఎటువంటి గొడవలు జరుగకుండా, దళిత పేటలో పోలీస్ పికెట్ ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు వందలాదిమంది అనుచరులతో ఆ పేటలోకి వెళ్లి ఘర్షణలు జరగటానికి కారణమయ్యారని అన్నారు. ఈ ఘర్షణలకు కారణమైన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు పైన వారి అనుచరుల పైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గౌరవ ప్రదమైన పదవిలో ఉంటూ ఇలాంటి ఘర్షణలకు పాల్పడుతున్న రఘు రామ కృష్ణం రాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుండి తొలగించాలని బహుజన్ సమాజ్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆకివీడు దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బహుజన్ సమాజ్ పార్టీ తరుపున కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాజమండ్రి ఇన్చార్జ్ ఇసకపట్ల రాంబాబు, రాజమండ్రి రూరల్ ఇన్చార్జ్ కొండపల్లి సూరిబాబు,జిల్లా నాయకులు నక్కా వెంకటరత్నరాజు, రాజానగరం ఇన్చార్జ్ కోల్లాటి అబ్బులు, రూరల్ నాయకులు కొత్తపల్లి శేఖర్, కొల్లపు శ్రీను,నెల్లి సుబ్బారావు, మండా సుబ్రమణ్యం, ఏపీ పని యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో 43 మంది విద్యార్థులకు ఉచిత సీట్లు కేటాయింపు

**వివరాలు వెల్లడించిన విద్యాశాఖాధికారి సూర్యనారాయణ**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాయవరం మండలంలో 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్రైవేట్ పాఠశాలలలో విద్యాహక్కు చట్టం 12(1)సి ప్రకారం ఉచిత సీట్ల కేటాయింపును పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి సూర్యనారాయణ గురువారం వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను నిర్వహించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో మొత్తం 43 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. సంబంధిత విద్యార్థుల వివరాలను ఆయా పాఠశాలలకు పంపించామని అలాగే తల్లిదండ్రులకు విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి ఫోన్ ద్వారా సమాచారం అందజేస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు ఆలస్యం చేయకుండా సంబంధిత పాఠశాలలను సంప్రదించి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు ప్రవేశాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ ప్రవేశ ప్రక్రియను ఏప్రిల్ 7 లోపు పూర్తిచేయాలని మండల విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు.

# ఆకలితో వచ్చే వారందరికీ భోజనం ఉచితమే

## లక్ష్యం.. సంకల్పం.. చిత్తశుద్ధి.. 2000వ రోజుకు చేరిన మొబైల్ అన్నదాన సేవలు నిర్వాహకులు స్వర్ణాంధ్ర రాంబాబు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వర్ణాంధ్ర నిరంతర సేవలకు పలువురి ప్రశంసలక్ష్యాన్ని నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా పనిచే యాలంటే గట్టి సంకల్పం ఉండాలి. సంకల్ప బలానికి చిత్తశుద్ధి తోడైతే ఎన్ని అవాంత రాలొచ్చినా తిరుగుండదు.ఏ కార్యక్రమాన్నైనా నిరాటం కంగా కొనసాగించవచ్చు. అందుకు ప్రజల నిదర్శనం స్వర్ణాంధ్ర సేవా సంస్థ. ఈ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి గుబ్బల రాంబాబు నిజాయితీయే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, బంధువులకు రుచికరమైన భోజనం శుచిగా అందించడమే కాకుండా పుష్కర్ ఘాట్ లో ప్రతిరోజూ అవసరార్థులకు భోజనం అందిస్తూ వస్తోంది ఈ సంస్థ కరోనా సమయం లో ఈ అందించిన సేవలు నిరుపమానం. వృధా చేయకుండా అవసరమైన వారికి, అన్నార్తులకు చేరుతుందన్న అపార విశ్వాసం రాంబాబు ఏర్పరచుకున్నారు. రాంబాబు అకుంఠిత దీక్షతో చేస్తున్న సేవా కార్యక్రమాలను మెచ్చి, పెద్దమనసుతో దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ధన,వస్తు రూపేణా సహకారం అందిస్తున్నారు. ఎల్ఐసి ఉద్యోగం చేస్తూ సేవాభావంతో నిర్వహిస్తున్న సంస్థ కార్యకలాపా లను మరింత విస్తృతం చేయడానికి ఉద్యోగాన్ని సైతం రాంబాబు స్వచ్ఛందంగా వదిలేసి, సేవలో మరింత నిమగ్నమయ్యారు. స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ఉన్నవారిని కన్నవారిలా కంటికి రెప్పలా రాంబాబు చూసుకుంటూ, వారికి కావాల్సిన ఆహారాన్ని సకాలంలో రుచిగా అందిం చడమే కాదు, వారి బాగోగులు కూడా చూస్తు న్నారు. ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర,పుష్కర్ ఘాట్ లో ఆరేళ్ళకు పైగా అంటే ఏప్రిల్ 3నాటికి 2000 రోజుకు చేరింది. సుదీర్ఘకాలం ఉచిత మొబైల్ అన్నదానం నిరంతరాయంగా, కొనసా గిస్తూ నిరాశ్రయులు అవసరార్థుల ఆకలి తీరుస్తూ స్వర్ణాంధ్ర సేవా సంస్థ తన ప్రత్యేకత చాటుకుంటుంది. గత ఆరు సంవత్సరాల్లో మొబైల్ ఉచిత అన్నదాన సేవల ద్వారా దాదాపు పది లక్షల మంది అన్నార్తులకు ఆకలి తీర్చారు.24600 మంది వాలంటీర్లు స్వచ్ఛం దంగా అన్నదాన సేవలో భాగస్వాములయ్యారు. సుమారు 16 వేల గంటల సమయాన్ని ఈ అన్నదాన సేవలకు వినియోగించినట్లు నిర్వాహకులు రాంబాబు తెలిపారు. పార్లమెంటు పూర్వ సభ్యులు ఉండవల్లి అరుణ్ కుమార్ అందించిన మారుతి వ్యాన్ ఈ మొబైల్ అన్నదాన సేవలకు ఎంతగానో ఉపయోగపడుతోందని రాంబాబు ఈసందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అరుణ్ కుమార్‌కి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో ఉన్న సాధారణ వ్యక్తుల నుండి మధ్య తరగతి ఉద్యోగులు ధనవంతులు అనేకమంది స్వచ్ఛందంగా ధన, వస్తు రూపంలో విరాళాలు అందించి ఈ ఉచిత అన్నదానాన్ని ప్రోత్సహిస్తున్నారని వారి పట్ల ఎల్లప్పుడూ స్వర్ణాంధ్ర కృతజ్ఞతా భావాన్ని కలిగి ఉంటుందన్న రాంబాబు వినమ్రంగా ప్రకటించారు. స్వర్ణాంధ్ర నిర్మాణ నిర్వహణలో భాగస్వాములైన వారికి తనతో పాటు సంస్థలోని కార్యవర్గ సభ్యులకు, తనతో పాటు పనిచేస్తున్న సిబ్బందికి రాంబాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక పక్క గ్యాస్ కష్టాలు వెంటాడుతున్న పరిస్థితులు చూస్తున్నాం.మరోపక్క గ్యాస్ దెబ్బకు కొన్ని హోటల్స్ మూతబడ్డాయి. అలాగే క్యాటరింగ్ వాళ్ళు, వంటవాళ్ళు ఉపాధి కోల్పోయారు. ఆలాంటి వారందరినీ కూడా గుర్తించి అక్కున చేర్చుకుని స్వర్ణాంధ్ర సేవాసంస్థ పగలు రాత్రి ఉచిత మొబైల్ అన్నదాన సేవలు అంది స్తున్నారు. ఇది తెల్సుకున్న పలువురు ప్రముఖులు సైతం ఔరా అంటూ,స్వర్ణాంధ్ర రాంబాబు మొక్కవోని దీక్షతో చేస్తున్న సేవలను ప్రశంసిస్తున్నారు.

రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# బ్రిడ్జ్ కోర్సుల నిర్వహణ

**బ్రిడ్జ్ కోర్సులు, కళాశాల ప్రవేశాలపై ఇంటింటికి తిరిగి వివరిస్తున్న అధ్యాపకులు**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా బ్రిడ్జ్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు రాయవరం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం ప్రభుత్వ ఆదేశాలతో బ్రిడ్జ్ కోర్స్ తరగతులు నిర్వహిస్తున్నారని, మండల కేంద్రమైన రాయవరంలో సైతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ తరగతులు ఏప్రిల్ 23వ తేదీ వరకు కొనసాగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామారావు తెలిపారు. ఈ బ్రిడ్జ్ కోర్సుల ప్రాముఖ్యతపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు కళాశాల అధ్యాపకులు రాయవరంలోని పలు ప్రాంతాలలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు లెక్చరర్ దడాల శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రాథమిక విద్యతో పాటు వివిధ అంశాలపై అవగాహన పెంపొందించేలా సబ్జెక్ట్ వారీగా బ్రిడ్జ్ కోర్సులు కళాశాల లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే వసతులను, నాణ్యమైన విద్యను విడిచిపెట్టి ప్రైవేట్ కళాశాల ల మత్తులో పడి జేబులు గుల్ల చేసుకోవద్దని హితవు పలికారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి అవసరమైన పాఠ్యపుస్తకాలు, తదితర సౌకర్యాలు ప్రభుత్వం అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ సూర్యప్రకాశ్, సివిక్స్ లెక్చరర్ నారాయణ, జూలజీ లెక్చరర్ సుధాకర్ వర్మ, హిస్టరీ లెక్చరర్ శివనారాయణ తదితరులు పాల్గొన్నారు.







# ఐదు కోట్ల ఆంధ్రుల కల నెరవేరింది

**అమరావతి రాజధానికి చట్టబద్ధత - రామచంద్రపురంలో భారీ బైక్ ర్యాలీ - స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు**
**ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణమే లక్ష్యం : మంత్రి సుభాష్ - మూడు రాజధానుల పేరుతో ప్రజల మనోభావాలతో ఆడుకున్న వైసీపీ**
**సీఎం చంద్రబాబు, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రామచంద్రపురం నియోజవర్గ ప్రజలు**





**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల రామచంద్రపురం నియోజవర్గంలో మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై బైపాస్ రోడ్డులోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వరకు జోరుగా హుషారుగా సాగింది. అనంతరం మంత్రి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ నిజం కోసం నిలబడే నాయకుడు, రాష్ట్ర రథసారథి సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచ స్థాయి రాజధాని అమరావతిని నిర్మిస్తామని భీమా వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజల మనోభావాలతో ఆడుకున్నారని విమర్శించారు. రాజధాని కోసం సుమారు 34 వేల ఎకరాలు భూములు ఇచ్చిన రైతుల మనోభావాలను కూడా దెబ్బతీశారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఒక చేత్తో తెలుగుదేశం పార్టీ జెండా, మరో చేత్తో జాతీయ జెండా పట్టుకుని బైక్ ర్యాలీలో పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ ర్యాలీ ఎన్టీఆర్ విగ్రహం నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు కొనసాగింది. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు కొత్తపల్లి శ్రీనుబాబు, చందమామ వాసు, చవ్వాకుల నారాయణమూర్తి, సలాది నాయుడు మాస్టర్, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, కవల నానాజీ,పదం మూర్తి, నారపురెడ్డి బలరాం, మొరార్జీ, రవ్వ భూషణం, మేడిశెట్టి సూర్యనారాయణ, గరికపాటి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, జాస్తి విజయలక్ష్మి, రాజేశ్వరి,దొమ్మలపాటి విజయలక్ష్మి, వాసంశెట్టి చంద్రశేఖర్, బల్ల శివ, వాసంశెట్టి బాల, పెద్ద ఎత్తున కోటం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5న బాబూ జగజ్జీవన్ రామ్

# 119వ జయంతి వేడుకలు

**జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్**



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

అణగారిన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా దళితుల హక్కుల కోసం నిరంతరం పాటుపడిన డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతిని ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక కలెక్టరేట్ వివేకానంద హాల్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. భారతదేశ సామాజిక, రాజకీయ మార్పుల్లో ఆయన పోషించిన పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సుమారు 50 సంవత్సరాల పాటు భారత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని అనేక కీలక బాధ్యతలను నిర్వహించారని తెలిపారు. అందుకే ఆయనను ప్రజలు ప్రేమగా "బాబూజీ" అని పిలుచుకుంటారని చెప్పారు. భారతదేశానికి అతి పిన్న వయసులో కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అంతేకాకుండా ఆయన ఉప ప్రధానమంత్రి, రక్షణ మంత్రి హోదాల్లో సేవలందించారని పేర్కొన్నారు. వ్యవసాయ మంత్రిగా ఉన్న సమయంలో భారతదేశంలో హరిత విప్లవం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఆయన జయంతిని "సమతా దివస్"గా నిర్వహిస్తున్నారని తెలిపారు. దేశం కోసం, సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు నేటికీ అనేక మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న జన్మించారని, ఈ మేరకు 2026 నాటికి ఆయనకు 118 సంవత్సరాలు పూర్తై 119వ సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా 119వ జయంతిని అధికారికంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని కలెక్టర్ వివరించారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు

# అభినందన సన్మాన కార్యక్రమం



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఏప్రిల్ 4న రావులపాలెం సిఆర్‌సిలో జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రజల మన్నన పొందుతూ గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో జడ్పిటిసి సభ్యులుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా ప్రజల విశ్వాసంతో గెలుపొందిన ప్రజాప్రతినిధులందరికీ అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 4వ తేదీన రావులపాలెం సి.ఆర్.సి ఫంక్షన్ హాల్‌లో చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడును. కావున సంబంధిత ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని తెలియజేసారు.

# ఎల్ నినో సవాళ్ల మధ్య సీడ్ టు సీడ్ ప్రకృతి వ్యవసాయానికి ఊతం

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో సవాళ్లను ఎదుర్కొంటూ "సీడ్ టు సీడ్" దిశగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.వి. రామారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీ కళా గ్రాండ్‌లో మూడు రోజులపాటు నిర్వహించిన రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలోని ఏపీ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ సీజన్-2026 సన్నద్ధతపై శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఖరీఫ్ సీజన్‌లో పి.ఎం.డి.ఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) విధానం ద్వారా "సీడ్ టు సీడ్" కార్యక్రమాన్ని అమలు చేయడం ప్రకృతి వ్యవసాయంలో విప్లవాత్మకమైన ముందడుగని ఆయన తెలిపారు. ముఖ్యంగా వర్షాధారిత ప్రాంతాల్లో తక్కువ నీటితో భూమిని సారవంతం చేస్తూ పంటలు పండించడం దీని ప్రధాన లక్ష్యమన్నారు. సాధారణంగా రైతులు వర్షాలు పడిన తర్వాతే పొలాన్ని దున్ని విత్తనాలు వేస్తారు. అయితే పి.ఎం.డి.ఎస్ విధానంలో వర్షాలు పడకముందే పొడి నేలలో విత్తనాలు వేయాలని సూచించారు. విత్తన గుళికల రూపంలో ఘన జీవామృతం, మట్టి, ఆవు పేడతో కలిపి చిన్న గుళికలు తయారు చేసి చల్లుతారని వివరించారు. భూమిపై మల్చింగ్ చేయడం ద్వారా గాలిలోని తేమను గ్రహించి విత్తనం మొలకెత్తేందుకు అనుకూల వాతావరణం కల్పిస్తారని తెలిపారు. సీడ్ టు సీడ్ కార్యక్రమం: ఈ విధానంలో రైతు విత్తనం వేసినప్పటి నుంచి తిరిగి విత్తనం పొందే వరకు పూర్తిగా ప్రకృతి పద్ధతులనే అనుసరిస్తారు. ఒకే రకమైన పంటకు బదులుగా ఏకకాలంలో 15 నుండి 20 రకాల విత్తనాలను కలిపి చల్లడం జరుగుతుంది. సంవత్సరమంతా భూమిని ఖాళీగా ఉంచకుండా 365 రోజులు పచ్చదనంతో ఉంచడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం. జిల్లాలో 20 వేల మంది రైతులను పూర్తి స్థాయి ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఖరీఫ్ 2026 సీజన్‌ను పురస్కరించుకుని జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయడానికి మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులు పాల్గొని దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో ముందస్తు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. 2026-27 సంవత్సరంలో ఉష్ణోగ్రతలు పెరిగి, వర్షపాతం తగ్గే అవకాశం ఉందని వాతావరణ హెచ్చరికలు సూచిస్తున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో వరి, కొబ్బరి వంటి పంటలను రక్షించేందుకు నవధాన్యాల సాగు అవసరమని స్పష్టం చేశారు. మట్టిలో తేమ నిల్వ ఉండేందుకు, జీవ వైవిధ్యం పెంచేందుకు ప్రతి రైతు నవధాన్యాల సాగు చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా "సీడ్ టు సీడ్" కార్యక్రమాన్ని విస్తరించి 20 వేల మంది రైతులతో విప్లవాత్మక మార్పు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాదిని "సీడ్ టు సీడ్ సంవత్సరం"గా ప్రకటించినట్లు వెల్లడించారు. రసాయన రహిత సాగులో రైతులను ప్రోత్సహించి, వారు స్వయంగా విత్తనాలు ఉత్పత్తి చేసుకునేలా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. దీని ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గి, రైతుల నికర ఆదాయం పెరుగుతుందని వివరించారు. శాఖల మధ్య సమన్వయంతో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, ముఖ్యంగా పి.ఎం.డి.ఎస్ సాగు కోసం అవసరమైన రుణాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మహిళా మార్టుల ద్వారా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయానికి ప్రత్యేక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా ఉద్యాన అధికారి బి.వి. రమణ మాట్లాడుతూ, కొబ్బరి, అరటి తోటల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన కషాయాలు, జీవ ఉత్ప్రేరకాలను రైతులకు అందుబాటులో ఉంచేందుకు బయో రిసోర్స్ సెంటర్లను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ 2026లో ప్రకృతి వ్యవసాయాన్ని విజయవంతం చేయడానికి జిల్లావ్యాప్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏడీఏలు, ఏడీపీఎంలు, మండల వ్యవసాయ అధికారులు, ఏపీఎంలు, ఉద్యాన అధికారులు మరియు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# లోహిత్ ప్రవీణ్‌కు ఆర్థిక సహాయం చేసిన అక్షయ



**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజోలు మండలం మేరకపాలెం గ్రామానికి చెందిన పలివెల లోహిత్ ప్రవీణ్ అనే.10 నెలల బాబుకి బ్రెయిన్ ట్యూమర్ వచ్చిందని రూ.20 లక్షల వరకు ఖర్చవుతుంది అని డాక్టర్లు చెప్పారని ఈ బాబు తండ్రికి అంత స్తోమత లేక దాతలు కోసం ఎదురు చూస్తూ.. అక్షయ సేవా సంస్థని సహాయం కోరగా సంస్థ నుంచి రూ.10000 రూపాయలు సంస్థ సభ్యులు కే పావని 1000 రూపాయలు మొత్తం 11000 రూపాయలు సంస్థ సభ్యులు చేతుల మీదుగా బాబు తండ్రికి ఇవ్వడం జరిగిందని తెలిపారు దీనికి సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదములు తెలియజేసారు.

# ముమ్మిడివరం నియోజకవర్గంలో ఘనంగా సంబరాలు



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గ ప్రధాన కేంద్రం ముమ్మిడివరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో కేక్ కట్ చేసి, ఈ చారిత్రాత్మక నిర్ణయానికి సహకరించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన దీపాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం నుండి నగర పంచాయతీ ప్రధాన రహదారి మీదుగా భారీ ర్యాలీ నిర్వహించి, గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ర్యాలీ పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి ముమ్మిడివరం నగర పంచాయతీ అంతా విశేష జనవాహిని మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ అమరావతిని ఏకైక రాజధానిగా అభివృద్ధి చేయాలనే సంకల్పానికి పార్లమెంటులో చట్టబద్ధత రావడం రాష్ట్ర చరిత్రలో ఒక కీలక ఘట్టమని తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందడంలో సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చేస్తున్న కృషికి ఈ నిర్ణయం మరింత బలాన్ని చేకూర్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవములో పాల్గొన్న

# రాజోలు టిడిపి ఇన్చార్జ్ గొల్లపల్లి అమూల్య




**మలికిపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** మలికిపురం మండలంలోని అడవిపాలెం గ్రామంలో శ్రీ మరిడి మహాలక్ష్మమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న రాజోలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి గొల్లపల్లి అమూల్య. ఆలయ కమిటీ తరపున నాయకులను దుస్సాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ భూపతిరాజు సాయిబాబా రాజు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు, మలికిపురం మండల పార్టీ అధ్యక్షులు అడబాల సాయిబాబా, రాజోలు మాజీ మండల పార్టీ అధ్యక్షులు అనుచూరి రామ పురుషోత్తం, టిడిపి సీనియర్ నాయకులు సంఘాని వీర్రాజు, చిట్టాల సూర్యనారాయణ, స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు, గాడి సీతారామయ్య, బర్రె దుర్గాప్రసాద్, నాగరాజు కంచి, బొమ్మిడి సత్తిపండు, కొప్పాడి వరప్రసాద్, కొప్పాడి చింతారావు, వెంకట సత్యనారాయణ గుబ్బల తదితర తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జనుపల్లి గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం

**పదవీ కాలం ముగిసిన సందర్భంగా నాయకులకు అభినందనల వెల్లువ**


**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

అమలాపురం రూరల్ మండలం జనుపల్లి గ్రామంలో సర్పంచ్ పదవి కాలం ముగిసిన సందర్భంగా గ్రామ సర్పంచ్ గాణాల భారతి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ వాకపల్లి శ్రీనివాస్ రావులను గ్రామస్థులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సర్పంచ్ గాణాల భారతి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తాను ఎన్నికైన మొదటి రోజు నుంచే గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కృషి చేశానని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, రహదారులు, తాగునీరు, వెలుగులు వంటి అనేక రంగాలలో పురోగతి సాధించేందుకు నిరంతరం కృషి చేశామని పేర్కొన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు అందించిన సహకారం ఎంతో అమూల్యమని, వారి సహకారం లేకపోతే ఈ విజయాలు సాధ్యమయ్యేవి కావని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ఉప సర్పంచ్ వాకపల్లి శ్రీనివాస్ రావు కూడా తన అనుభవాలను పంచుకుంటూ, గ్రామ ప్రజలతో కలిసి పనిచేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో అందరి సహకారం వల్లనే మంచి ఫలితాలు సాధించగలిగామని ఆయన పేర్కొన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ నాయకత్వంలో గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని కొనియాడారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, సమయానుకూలంగా స్పందించిన నాయకత్వాన్ని వారు ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సచివాలయం సిబ్బంది, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి, స్మారక చిహ్నాలు అందజేశారు. మొత్తం కార్యక్రమం ఆత్మీయత, ఆనందంతో నిండిన వాతావరణంలో ముగిసింది.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం

# పని ప్రదేశాన్ని సందర్శించిన ఎంపీడీఓ



**కాట్రేనికోన, విశ్వంవాయిస్ న్యూస్ :** కాట్రేనికోన గ్రామ పంచాయతీ వేట్లపాలెం గ్రామం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని ప్రదేశాన్ని ఎంపీడీఓ బి.రాజేశ్వరరావు సందర్శించారు. వేతన శ్రామికులు అందరూ ఉదయం 6:30 గంటలకే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, గ్రూపులో సభ్యులందరు విధిగా ఉపాధి పనులకు హాజరు కావాలని హితవు పలికారు. అందరూ హాజరైతేనే సరాసరి ఉపాధి వేతనం ఎక్కువ మొత్తంలో వస్తుందని సూచించారు. పని ప్రదేశంలో మంచినీటి వసతి, నీడ నిమిత్తం పందిరి ఏర్పాటు చేయాలని క్షేత్ర సహాయకులు ఏపీ ఓ ఎమ్ జి ఎన్ఆర్ ఇ జి ఎస్ వారిని ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు విధిగా నిర్వహించాలని, సత్వర చర్యలు గైకొనాలని పిలుపునిచ్చారు. సదరు సందర్శనలో ఏపీవో చంద్రమోహన్, డిప్యూటీ ఎంపీడీఓ సూర్య నారాయణ రాజు, క్షేత్ర సహాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌కి ఘనంగా సన్మానం



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.అర్ అంబేద్కర్ కోనసిమ ఏపీడబ్ల్యూజేఎఫ్ (ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) జిల్లా అధ్యక్షులుగా మట్టపర్తి శ్రీనివాసరావు నియమితులు అయిన విషయం తెలిసిందే. ఆయనను అంబాజీపేట మండల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ అధ్యక్షతన అంబాజీపేట మండల పరిషత్ అధ్యక్షులు దొమ్మేటి వెంకటేశ్వరావు స్వగృహంలో గురువారం పుల మాలలతో, దుస్సలువాలతో ఘనంగా సన్మానం చేసి శ్రీనివాసుని అభినందించారు. ఈ కార్యక్రమంలో దొమ్మేటి వెంకటేశ్వరావు, ఎం.ఎం శెట్టి, ముత్తబత్తుల మణిరత్నం, కొర్లపాటి కోటబాబు ,మైల ఆనందరావు, దొమ్మేటి సత్యమోహన్, కోట విజయ్ రాజు, ఉందుర్తి ఆనంద్ బాబు, పితాని వీరాస్వామి, వాసంశెట్టి పెదబాబు, దేవరపల్లి బాలయగి, వడలి క్రిష్ణమూర్తి, కాంద్రేగుల గోపి, అందే మూర్తి, రాయుడు షణ్ముఖ్, మట్టపర్తి బాలాజీ, యల్లమిల్లి జై బాబు, రాయుడు మేరసాహెబ్, గోసంగి కుమార్ స్వామి, దొమ్మేటి రాధ, కొప్పిశెట్టి వెంకటేశ్వరావు, కాంద్రేగుల నాగబాబు, కాంద్రేగుల గణేష్, ర్యాలీ వాడయర్, వనచర్ల పండు, దేవరపల్లి గౌతమ్, మట్టపర్తి హరి,చింతపల్లి వెంకటేశ్వరావు, కుడిపూడి సత్తిబాబు, వాసంశెట్టి వెంకన్న తదుతర నాయకులు ఘనంగా మట్టపర్తి శ్రీనివాస్‌కి సన్మానం చేశారు.

# 'అమరావతి ఊపిరి పీల్చుకో చట్టబద్ధత వచ్చింది'



**కాట్రేనికోన, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా, కాట్రేనికోన మండలం కందికుప్పలో గురువారం అమరావతి కేక్ కటింగ్ చేసి కూటమి నాయకులు ఆనందాన్ని పంచుకున్నారు. లోక్సభలో బిల్లు పాస్ అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ ఎన్ని కుతంత్రాలు పన్నినప్పటికీ అమరావతి అభివృద్ధిని ఆపలేరని అందుకు ఈ చట్టబద్ధతే నిదర్శనం అని కాట్రేనికోన డిసి అధ్యక్షుడు ఆకాశం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోనూకల మూర్తి, మోకా బాల ప్రసాద్, విత్తనాల జై భార్గవ్, నూకల దుర్గ బాబు, ఆకాశం చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.



# 'అమరావతి'కి మద్దతుగా నిలిచిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు

## కాకినాడ పార్లమెంట్ సభ్యులు ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును పార్లమెంటు ఆమోదించడం సంతోషంగా ఉందని, పెద్దన్నలా అండగా ఉండి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. పార్లమెంటు ఉభయ సభల్లో రాజధాని బిల్లు ఆమోదం పొందడంతో గురువారం ప్రధాని నరేంద్ర మోడీని, అలాగే సహకరించిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు లను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగిందని, చారిత్రాత్మక బిల్లు ఆమోదం పొందిన తర్వాత జనసేన పార్టీ తరఫున, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరఫున ప్రధాని మోడీని కలిసి కృతజ్ఞతలు తెలపడం గర్వంగా భావిస్తున్నానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కుట్రలు, అవాంతరాలు ఛేదించుకుని నేడు రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్ట భద్రత కలిగిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో త్వరలోనే దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా, ప్రపంచ శ్రేణి నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

### జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో

# అధికారుల నిర్లక్ష్యంపై మాట్లాడిన మండల జెడ్పీటీసీ నీరుకొండ రాజకుమారి



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈరోజు కాకినాడ జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్థానిక సమస్యలపై ఏలేశ్వరం మండల జడ్పిటిసి నీరుకొండ రామకుమారి పలు అంశాలుపై లేవనెత్తారు. జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో జడ్పిటిసి నీరుకొండ రామకుమారి మాట్లాడారు. ఈసందర్భంగాగ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన పనులకు తీర్మానాలు అవసరం లేదా అని ప్రశ్నించారు. ఎంపీ నిధులు, ఎమ్మెల్యే నిధులు, రాజ్యసభనిధులు,విబి-జి-రాంజీ-జి నిధులు, ప్రత్యేక నిధుల నుండి చేపట్టిన పనులకు గ్రామపంచాయతీ తీర్మానం అవసరం లేదాని ప్రశ్నించారు. యర్రవరం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేని లేఅవుట్ కు పంచాయతీ తీర్మానాలు లేకుండా చేపట్టిన పనులపై ఇప్పటికే పలుమార్లు అయ్యా శాఖల ఉన్నతాధికారులకు తెలిపామని అన్నారు. వాటిపై అధికారులు స్పందించకపోవడం పై ఇప్పుడు ఈ సమావేశంలో చర్చించ వలసి వస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. సంభందిత ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి నిజ నిర్ధారణ చేపట్టాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలిపారు.

# జే.అన్నవరం సీపీఐ(ఎంఎల్) సమావేశం

### భూముల ఆక్రమణలు, కాలువ భద్రతపై ఆందోళన




**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం, జే.అన్నవరం గ్రామంలో సీపీఐ(ఎంఎల్) మండల కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. అనంతరం పలు ప్రజా సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. సమావేశం ఏలేశ్వరం మండల కార్యదర్శి గండేటి పెదనాగమని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ(ఎంఎల్) ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్టు మిగులు భూములను గతంలో పోరాటాల ద్వారా మర్రివీడు, జే.అన్నవరం గ్రామాల్లో పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ భూములు గ్రామ పెత్తందారుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మర్రివీడు గ్రామంలో కొందరు రాజకీయ నాయకుల పేర్లుచెప్పుకుంటూ పేదలను బెదిరించి భూములను ఆక్రమిస్తున్నారని, ముఖ్యంగా దళిత పేదల భూములను కబ్జా చేసి కార్పొరేట్ వ్యవసాయం పేరుతో వ్యాపారంచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా హోటళ్లలో ఆహారధరలు పెరుగుతున్నాయని, గ్యాస్ వ్యాపారులు బ్లాక్ మార్కెట్‌కు పాల్పడి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. అలాగే, గతంలో వ్యవసాయ కూలీలు, కార్మికులకు ఉన్న ప్రమాద భీమా మరియు సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటికీ ఆచరణలో పెట్టలేదని షమండిపడ్డారు. ఏలేశ్వరం సి.రాయవరం గ్రామాల మధ్య స్టీల్ ప్లాంట్‌కు వెళ్లే నీటి కాలువపై ఉన్న బ్రిడ్జి వద్ద రక్షణ గోడ లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే సపలువురు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. దీనిపై ఏలేరు వైఆర్‌సి ప్రాజెక్టు వఅధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కాలువ నిర్మాణ బాధ్యతలు చేపట్టిన కాంట్రాక్టర్ సంస్థలు భారీ మొత్తాల్లో బిల్లులు తీసుకుంటున్నప్పటికీ, భద్రతా చర్యలు తీసుకోవడం లేదని, అధికారులతో కలిసి అవినీతికి పాల్పడుతున్నారని గణేశ్వరరావు విమర్శించారు. వెంటనే రక్షణ గోడ నిర్మించాలని, కాలువల అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.సమావేశం అనంతరం జే అన్నవరం గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కందుల కృపా ప్రసాద్, గిరిజన సంఘం నాయకులు సోమల కుశల, నాగులపల్లి అర్జునుడు, పాకలోవ బాబు, వల్లికొండల రావు, గుమ్మడి పాదాలమ్మ, మిరప లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆదేశాల మేరకు చట్టబద్ధతపై సంబరాలు

### - అమరావతి చట్టబద్ధతపై ఆజాద్ చౌక్‌లో హర్షాతిరేకాలు






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర రాజధానిగా అమరావతిని చట్టబద్ధం చేస్తూ తీసుకున్న నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఆజాద్ చౌక్ వేదికగా ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో " సంబరాలు అంబరాన్నంటాయి.పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ముఖ్య అతిథిగా పాల్గొని కూటమి నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ అమరావతిని చట్టబద్ధంగా ప్రకటించడం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఐదుకోట్ల కలల సాకారమని అన్నారు. రాజధాని అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హోరెత్తిన ఆజాద్ చౌక్ ఈ వేడుకల్లో భాగంగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొని బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. అమరావతికి లభించిన చట్టబద్ధతతో రాష్ట్ర భవిష్యత్తు మరింత అభివృద్ధి చెందుతుందని, పెట్టుబడులు పెరిగి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని సత్తిబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.చంద్రబాబు దార్శనికత, పవన్ కళ్యాణ్ పట్టుదల, లోకేష్ చొరవ, కేంద్ర ప్రభుత్వ మద్దతుతోనే అమరావతికి ఈ విజయం దక్కింది. ఇది రాష్ట్ర ప్రజల విజయం" అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సిటీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, జనసేన ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ,సిటీ అధ్యక్షుడు వై .శ్రీను, సీనియర్ నాయకులు వర్రె శ్రీనివాస్, బుడ్డిగ రవి, కూటమి నేతలు, వివిధ కార్పొరేషన్ల ప్రతినిధులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# ఆటిజంను తొలిదశలో గుర్తించడానికి అవగాహన చాలా అవసరం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం మరియు ఆటిజం అంగీకార దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం (డీఎమ్ హెచ్పి) బృందం స్థానిక కంబాలపేట యూపీహెచ్‌సీ వద్ద అవగాహన శిబిరాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ డాక్టర్ వైబీవీ చంద్రబోస్ మాట్లాడుతూ చిన్నారుల మనసుల్లో మెల్లగా మొలిచే ఆటిజం లక్షణాలను తొలిదశలోనే గుర్తించడం ఎంత ముఖ్యమో వివరించారు. బాల్యంలో కనిపించే సూక్ష్మ సంకేతాలను, సమాజంలో ఆటిజం వ్యాప్తి శాతాన్ని సున్నితంగా వివరిస్తూ, ప్రతి చిన్నారి ప్రత్యేకతను అర్థం చేసుకోవాల్సిన అవసరాన్ని హృదయానికి హత్తుకునేలా చెప్పారు.అలాగే, లక్షణాల ఆధారంగా పిల్లల అవసరాలకు అనుగుణంగా బిహేవియరల్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, మరియు పునరావాస సేవలు వంటి చికిత్సా మార్గాలను స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం డీఎమ్ హెచ్పి) బృంద సభ్యులు డాక్టర్ అఖిలేంద్ర శ్రీనివాస్, కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ వై.బి.వి. చంద్ర బోస్,క్లినికల్ సైకాలజిస్ట్ ఎన్. ప్రియాంక రాయ్,




సైకియాట్రిక్ నర్స్ అలాగే యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుహ్య మల్లాడి,హెల్త్ సూపర్వైజర్ డి.డి. భవాని,యూపీహెచ్‌సీ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ అవగాహన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఇది సమాజంలో ఆటిజం పట్ల అవగాహనను పెంపొందించడమే కాకుండా, ప్రతి చిన్నారి ప్రత్యేకతను గౌరవించాలనే సందేశాన్ని సుస్పష్టంగా వ్యాప్తి చేసింది.

# శంఖవరం ఎంపీడీవోగా నాగేంద్ర నియామకం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల ప్రజా పరిషత్తుకు కొత్త అభివృద్ధి అధికారిగా యు.నాగేంద్ర గురువారం ఉదయం విధుల్లో చేరారు. బుధవారం వరకూ ఈయన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అల్లవరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవోగా విధులను నిర్వహించారు. మండల స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, పరిషత్తు పరిపాలనలో ఎంపీడీవోకు సహకరిస్తూ ఉద్యోగ విధులను నాగేంద్ర సజావుగా నిర్వహించారు. అక్కడ ఈయన ఆ విధుల్లో ఉండగా ఎంపీడీవోగా ఉద్యోగోన్నతిని పొందారు. దీంతో అక్కడ నుంచి బదిలీపై శంఖవరం మండలానికి వచ్చి ఎంపీడీవోగా బాధ్యతలను స్వీకరించారు. అల్లవరం మండల ప్రజా పరిషత్తు డిప్యూటీ ఎంపీడీవోగా విధులకు ముందు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మన్యం ప్రాంతం వై.రామవరం మండలం, అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కె.గంగవరం మండలం ప్రజా పరిషత్తు అభివృద్ధి కార్యాలయాల్లో డిప్యూటీ ఎంపీడీవోగా నాగేంద్ర విధులను నిర్వహించారు. కాగా శంఖవరం ఎంపీడీవోగా బాధ్యతలను స్వీకరించిన ఆయనకు కార్యాలయం సిబ్బంది సాదర స్వాగతం పలికారు. పూల చెండులను బహూకరించిన సిబ్బంది తమను పరిచయం చేసుకున్నారు. సిబ్బంది తాము ఏయే విధులను నిర్వహిస్తున్నారో నాగేంద్రకు వివరించారు. పరస్పర పరిచయాలు అయ్యాక, తీపి తినుబండారాలతో నోళ్ళను తీపి చేసుకున్నారు. అనంతరం ఆయన పరిషత్తు కార్యాలయం దస్త్రాలను పరిశీలించారు. తదుపరి ఆయన శంఖవరం మండలాధీశుడు పర్వత గుర్రాజు (రాజబాబు)ను, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎంపీడీవో నాగేంద్ర తనను తాను పరిచయం చేసుకున్నారు.

# ఘనంగా జేఎన్టీయుకే 12వ స్నాతకోత్సవం నిర్వహణ







**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** జవహర్లాల్ నెహ్రూ సాంఘిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూకే)12వ స్నాతకోత్సవ వేడుకలు శుక్రవారం యూనివర్సిటీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ చాన్సలర్ ఎస్ అబ్దుల్ నజీర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్లు, గోల్డ్ మెడల్స్‌ను అర్హులైన వారికి అందజేశారు. స్నాతకోత్సవంలో భాగంగా వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులకు బీఈ, బీటెక్, ఎంఈ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీహెచ్‌డీ డిగ్రీలు అందజేశారు. విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గవర్నర్ అబ్దుల్ నజీర్ విద్యార్థులు తమ విద్యను సమాజ సేవకు ఉపయోగించాలని సూచించారు. సాంకేతిక విద్యలో నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ సిఎస్ఆర్కె ప్రసాద్ మాట్లాడుతూ యూనివర్శిటీ NAAC A+ గ్రేడ్ సాధించడమే కాకుండా, పలు ఇంజినీరింగ్ కోర్సులకు చీదూూ గుర్తింపు పొందిన విషయాన్ని వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నూతన విద్యా విధానం ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శాంతాబయోటిక్ అధినేత డాక్టర్ కేఐ వర ప్రసాద్ రెడ్డికి కళాశాల గౌరవ డాక్టరేట్ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ పి.సుబ్బారావు, రిజిస్టర్ ఆర్.శ్రీనివాసరావు, ఓఎస్డి డి.కోటేశ్వరరావు ప్రొఫెసర్లు, అధికారులు, వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్ విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### డిఎంహెచ్ఓ నరసింహ నాయక్



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** వేసవికాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జే.నరసింహ నాయక్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కార్యాలయం ఎదుట బాటసారులకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రయాణాలు చేయాలని సూచించారు. అధిక వేడిమితో డీహైడ్రేషన్ గురికాకుండా తరచూ మంచినీరు, శీతల పానీయాలు, ఓఆరెస్, పల్చటి మజ్జిగ తీసుకోవాలని, ఆరోగ్య ఇబ్బందులు తలెత్తితే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తగిన చికిత్స పొందాలని అన్నారు. వేసవి దృష్ట్యా ప్రభుత్వ సూచనలు మేరకు అన్ని పిహెచ్సిలలో ఓఆర్ఎస్, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని, ఉదయం 11గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నీడన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. బాటసారులకు తమ కార్యాలయం ఉద్యోగులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల నరసింహ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, కార్యాలయం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీవీఎం స్కూల్ యాన్యువల్ డే సంబరాలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి నగరంలోని లలిత నగర్ ప్రాంతంలో ఉన్న బీవీఎం స్కూల్‌లో యాన్యు వల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సభను అలరించారు. నృత్యాలు, నాటికలు, దేశభక్తి గీతాలు, ఆధునిక డాన్స్ ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో కూడా ప్రతిభ చూపాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొత్తం కార్యక్రమం ఆనందోత్సాహాలతో కొనసాగింది.

# సీతానగరంలో డ్వాక్రా సంఘాల వేడుకలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించడంపై రాజానగరం నియోజకవర్గ డ్వాక్రా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి గురువారం రాత్రి సీతానగరం స్త్రీ శక్తి కార్యాలయము వద్ద మహిళలు అమరావతికి దీప హారతులు ఇచ్చారు.ప్రజల కల నెరవేరేల కూటమి ప్రభుత్వం కృషి చేసిందని మండల సమాఖ్య అధ్యక్షురాలు కందికట్ల అరుణకుమారి హర్షం వ్యక్తం చేశారు. రాజధానిపై నిర్వహించిన రంగవల్లుల పోటీల్లో విజేతలకు ఎపిఎం సూరమ్మ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు కందికట్ల అరుణ కుమారి, ఎపిఎం సూరమ్మ, గ్రామ సంఘం సహాయకులు, సీసీలు వెంకటలక్ష్మి,ధారాలక్ష్మి, హరిబాబు పాల్గొన్నారు.

# ఆకివీడు వెళ్ళడానికి కలెక్టర్, ఎస్పీలు అనుమతి ఇవ్వాలి

## పోలీస్ నిఘాలో నా ఫోన్ నెంబర్ – ఆకివీడు వెళ్లకుండా రెండు రోజులు నుంచి హౌస్ అరెస్ట్ పోలీసులకు నా సమాచారం ఎలా తెలుస్తుంది – మాజీ ఎంపి జివి హర్షకుమార్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** భీమవరం జిల్లా ఆకివీడు వెళ్ళనివ్వకుండా తనను పోలీసులు రెండు రోజులు పాటు గృహనిర్బంధంలో ఉంచారని అమలాపురం పార్లమెంటు మాజీ సభ్యులు జివి హర్షకుమార్ తెలిపారు. స్థానిక రాజీవ్ గాంధీ కళాశాల సమావేశ హాలులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హర్ష కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల తర్వాత తాను ఆకివీడు వెళుతుంటే పాల కొల్లు వద్ద పదిమంది పోలీసులు తనను అడ్డుకున్నారని తెలిపారు. తాను తన డ్రైవర్ మాత్రమే ఆకివీడు బయలుదేరి వెళ్ళామని, తాను వెళుతున్న సంగతి పోలీసులకు ఎలా తెలిసిందని, బహుశా తన ఫోన్ నెంబర్ను పోలీసుల నిఘాలో పెట్టి ఉంటారని భయం, ఆందోళన కలుగుతుందన్నారు. తాను ఒక క్రమశిక్షణ గల కార్యకర్తనని ఎన్నడు కూడా ఏ సంఘటనను తాను రెచ్చగొట్టలేదన్నారు. తనపై దాడి చేసిన వారిని కూడా తాను క్షమించానని వెల్లడించారు. తన ఫోను ట్రాఫింగ్‌పై ఎవరికి ఫిర్యాదు చేయాలో వారికి ఫిర్యాదు చేస్తాను అన్నారు. ఆకివీడుకు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు వచ్చిన సందర్భంగా ఎటువంటి గొడవలు జరగలేదని తహ సిల్దారు తనతో తెలియజేశారని, అయితే సాయంత్రానికల్లా గ్రామంలోని వారిపై కేసులు పెట్టి, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని అన్నారు. వాస్తవికంగా అక్కడ ఏమి జరిగిందో తెలుసుకోవడానికి తాను ఆకివీడు వెళ్ళదలిచాను అన్నారు. రఘురామ కృష్ణంరాజు వచ్చి దండ వేసి వెళ్లిపోయిన తర్వాత కొందరు వీడియో తీస్తుంటే అక్కడ వారు అభ్యంతరం పెట్టడంతో గొడవ జరిగినట్లు తెలుస్తుంది అన్నారు. ఇద్దరు ముగ్గురు కొట్టుకున్న సంఘటనను ఆసరాగా తీసుకొని ఊరిలో వారందరిపై కేసులు పెట్టిస్తున్నారంటే రఘురామ కృష్ణం రాజు ఎంతగా కక్షపెంచుకున్నారో అర్థం అవుతుందన్నారు. ఈ కేసులో 57మందిపై హత్యాయత్నం కేసులు పెట్టి, ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు అన్నారు. గ్రామంలో చురుగ్గా ఉండే వారందరిపైనా కేసులు నమోదు చేయించారని తెలిపారు. పేటకు చెందిన 120 మంది కనిపించడం లేదని గ్రామస్థులు చెబుతున్నారని వివరించారు. ఆర్ ఆర్ ఆర్ పై అసలు దాడి జరగనే లేదని, దాడి గనుక జరిగితే అక్కడ ఉన్న పోలీసులు వీడియో తీయరా?, ఆ దృశ్యాలు బయట పెట్టాలన్నారు. ఆకివీడు వెళ్ళడానికి కలెక్ట్, ఎస్పీలు అనుమతి ఇవ్వాలని, వారు స్పందించకుంటే హైకోర్టును ఆశ్రయిస్తానని అన్నారు. నేను, నా డ్రైవర్ ఇద్దరిమే వెళుతుంటే తమకు 144 సెక్షన్ ఎలా వర్తిస్తుందని ప్రశ్నించారు. గత టిడిపి ప్రభుత్వంలో గరగపర్రు సంఘటనలో తనని 41 సార్లు హౌస్ అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. రఘు రామ కృష్ణంరాజు వల్ల కూటమి ప్రభుత్వానికి చాలా నష్టం కలుగుతుందన్న విషయాన్ని గమనించాలన్నారు. నియోజక వర్గంలో 6000 మందికి ఇళ్ళు లేకుండా చేశారని, 12,13 చర్చిలను తొలగించారని తెలిపారు. మరో 57 చర్చిలకు నోటీసులు ఇస్తామని బెదిరిస్తున్నారని, నోటీసులు ఇస్తే తన ఫోన్ నెంబర్ 9000922008 కు సంప్రదించాలన్నారు. పడగొట్టిన ఇళ్ళ, చర్చిల ఫోటో పెట్టలని, తాను హైకోర్టుకు వెళ్ళి పోరాడుతాను అని చెప్పారు. కుందానపల్లిలో జరిగిన కుల వివక్షతపై పోరాడితే అక్కడున్న ఎస్సీ పేటలోని వారందరికీ ఇంటింటికీ కుళాయిలు వచ్చాయన్నారు. ఇతర పేటల కన్నా ఎస్సీ పేటల్లో సౌకర్యాలు లేకుండా వివక్షతకు గురి అవుతుంటే తన దృష్టికి తీసుకు రావాల్సిందిగా సూచించారు.

### కృష్ణారావు లేని యానాం ప్రశాంతం

మల్లాడి కృష్ణారావు లేని యానాం ఈ ఐదేళ్ళు చాలా ప్రశాంతంగా ఉందని జీవి హర్షకుమార్ అన్నారు. రీజెన్సీ సిరామిక్స్ ఫ్యాక్టరీలో జరిగిన ఘటనలతో నాకు ఎటువంటి ప్రమేయం లేకున్నా చిలువలు పలువలుగా ప్రచారం చేశారని,, అక్కడ జరిగిన సంఘటనలకు కారకులు ఎవరో అందరికీ తెలుసును అన్నారు. జవహర్ అనే అధికారిణి ఆఘ మేఘాలపై అక్కడి నుంచి పంపేయడమే కాకుండా, అనుమతి లేకుండా ఎపి పోలీసులు యానాం రాకూడదని నిబంధనలు తెచ్చారని గుర్తు చేశారు. ఈ సంఘటనపై సిబిఐ విచారణ ఎందుకు బయటకు రావడంలేదని ప్రశ్నించారు. తాను 2014తర్వాత అధికారంలో లేనని, టిడిపి, వైసిపి, బిజెపి ప్రభుత్వాలకు వ్యతిరేకంగానే మాట్లాడుతున్నానని, అలాంటప్పుడు సిబిఐ విచారణ బయట పెట్టడానికి అడ్డంకులు ఏమిటని ప్రశ్నించారు. నాటి గొడవలకు కారకులైన వ్యక్తి సిఎంకు దగ్గరగా ఉన్నారని ఫ్యాక్టరీ యాజమాన్యమే ప్రకటన చేసిందన్నారు. యానాం ప్రశాంతతకు, కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి అశోక్ ను గెలిపించాలని కోరారు. యానాం ఎన్నికల్లో తాను ప్రచారం చేస్తాను అన్నారు. ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ విజయవంతం అయ్యిందని తెలిపారు. హర్షకుమార్ బండారం బయట పెడతానని ఒక వ్యక్తి పేర్కొనడం హాస్యాస్పదమన్నారు తన కుమారుడు పెట్టిన పోస్టింగును కేంద్ర హోం శాఖ తొలగించిందంటే ప్రవీణ్ హత్య కేసులో ఎవరి ప్రమేయం ఉందన్నది అర్థం అవుతుంది అన్నారు. ప్రవీణ్ హత్యలో కేంద్రం హస్తం ఉందని, ఈ సంగతి రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసునన్నారు. తాను చిన్ననాటి నుండి ఏ విషయంపై నైనా నేరుగానే పోరాటం చేస్తానన్నారు. ఎంపీ కాకమునుపే తాను ఇల్లు కొనుక్కున్నానని, తన కళాశాల తనకు ఆధారంగా నిలిచిందన్నారు. ఏ పోరాటం చేసిన తన సొంత ఖర్చులతోనేనని స్పష్టం చేశారు. తన ఆదాయం నుండి అనేకమందికి సాయం చేశానని చెప్పారు. అమలాపురం ఎంపీగా ఉన్న నాట్ నుండి తనపై ఒక్క ఆరోపణను నిరూపించాలని సవాల్ విసిరారు.

# భవన నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి

## కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నగరంలో జరిగే భవన నిర్మాణాలకు నగరపాలక సంస్థ నుంచి అనుమతి తప్పనిసరి అని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. గురువారం ఉదయం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆయన పర్యటించారు. గాదాలమ్మ నగర్, తారకరామ నగర్లో పలు భవనాల ప్లాన్ లను పరిశీలించారు. అలాగే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న భవన కొలతలను తనిఖీ చేశారు. రాజమహేంద్రవరంలో నిర్మిస్తున్న భవనాలు వాటి అనుమతి పొందిన ప్లాన్లకు అనుగుణంగా కడితేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందిన తర్వాతే ఆయా భవనాల్లోకి అడుగుపెట్టాలని యజమానులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని.. ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే, వాటిపై తక్షణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కనుక నూతనంగా నిర్మాణం చేసే భవనాలు తగిన డ్రైనేజి సిస్టం, గ్రీనరీ ఏర్పాటు చేసుకొని, నిబంధనల మేరకు చేపట్టాలన్నారు. ఆయన వెంట సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఏసీపీ కొండలరావు, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

# మా ఎస్సీ వర్గాల జీవనోపాధిని కాపాడండి

## శ్రీ గంగా స్యాండ్ అండ్ బోట్స్ మెన్ లేబర్ కాంట్రాక్ట్ కో-ప్రైవేటు లిమిటెడ్ వారి వేడుకలు – కలెక్టరేట్‌లో వినతి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కోటిలింగాలపేట ఇసుక ర్యాంపుల నుంచి ఇసుక సరఫరా చేసి జీవనోపాధి పొందుతున్న ఎస్సీ వర్గాలకు చెందిన సుమారు 100 కుటుంబాలు ప్రస్తుతం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని శ్రీ గంగా ఆల్ క్యాస్ట్ స్యాండ్ అండ్ బోట్స్ మెన్ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను గురువారం కలిసి తమ జీవనోపాధికి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గంగా స్యాండ్ అండ్ బోట్స్ మెన్ లేబర్ కాంట్రాక్ట్ కో-ప్రైవేటు లిమి టెడ్ సభ్యులు కొల్లు చంద్ర కుమార్, మేకల సూర్యారావు మాట్లాడుతూ తాము గత 10 సంవత్సరాలుగా మల్ల య్యపేట పెట్రోల్ బంక్ పక్కన ఉన్న మార్గం ద్వారానే కోటిలింగాలపేట ఇసుక ర్యాంపుల నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇసుక లారీలు నడుపుతూ తమ జీవనోపాధిని కొన సాగిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో కూడా ఇదే మార్గంలో ఇసుక లారీలు నడిచాయని, అప్పట్లో ఎలాంటి అభ్యంతరాలు లేదా సమస్యలు రాలేదని గుర్తు చేశారు. అయితే ఇటీవల కొంతమంది నిరసనల పేరుతో ఆ మార్గంలో లారీలు వెళ్లకుండా అడ్డుకోవడం జరుగుతోందని, దీని వల్ల ఎస్సీ వర్గాలకు చెందిన కార్మికులు, డ్రైవర్లు, లారీ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాపారంపై ఆధారపడి ఉన్న కుటుంబాలు పూర్తిగా ఆదాయం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గతంలో 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసిన రహదారిని ప్రస్తుతం తాము ప్రతి ఐదు రోజులకు ఒకసారి శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ లారీలు వెళ్లకుండా అడ్డుకోవడం అన్యాయమని అన్నారు. ఇప్పటికే ఇసుక ధరలు గణనీయంగా తగ్గిపోవడంతో ఆదాయం తగ్గిపోయిందని, ప్రస్తుత పరిస్థితుల వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఎస్సీ వర్గాలకు చెందిన తమ కుటుంబాల జీవనోపాధి దెబ్బతినకుండా అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**డిమాండ్లు :** గత 10 సంవత్సరాలుగా ఉపయోగిస్తున్న అదే మార్గంలో ఇసుక లారీలు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలి.అధికారుల ద్వారా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని,అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని, ఎస్సీ వర్గాలకు చెందిన కార్మికుల జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఎస్సీ వర్గాలకు చెందిన 100 కుటుంబాల జీవనోపాధి ఈ ఇసుక రవాణాపైనే ఆధారపడి ఉందని, అధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుందరం, సుధాకర్, డివి రాజు, కె రాజు, సూర్యారావు, ఏ రాంబాబు, వెంకట్, నవీన్, శ్రీను, ప్రభ, ప్రసన్న, కృష్ణ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

### దళితుల భూములు ఆక్రమిస్తున్న వ్యక్తిపై

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## మద్దూరిలంక గ్రామం లో ఉన్న దళితుల భూములు దళితులకు అప్పగించాలి - జై భీమ్ దళిత ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు చోళ్ళ రాజు డిమాండ్

**కొవ్వూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం, మద్దూరి లంక గ్రామంలో ఉన్న దళితుల భూములు దళితులకు అప్పగిం చాలని భీమ్ దళిత ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు చోళ్ళ రాజు డిమాండ్ చేశారు.గత 50 సంవత్సరాలు కాలంగా దళితుల ఆధ్వర్యంలో పశువుల మేత కోసం15 ఎకరాల భూమిని వినియోగిస్తున్నామని తెలిపారు. గురువారం మద్దూరు లంక గ్రామంలోని మాజీ సర్పంచ్ ఆకుల వీర వెంకట సత్యనారాయణ, గుమ్మడి రాం బాబు, కప్పల సుదర్శన్, కడియం చిరంజీవిలతో కలిసి ఆక్రమణకు గురైన భూమిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 50 సంవత్సరాల కాలంగా మద్దూరు లంక గ్రామంలోని సర్వేనెంబర్ ఆర్.ఎస్. 32 భూమిని ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి గ్రామంలోని దళితులు పశుగ్రాసం (మేత) కోసం 15 ఎకరాల భూమిని వినియోగిస్తున్నా మని తెలిపారు. దళితులకు చెందిన భూమిని పురుషోత్తపల్లి గ్రామానికి చెందిన ముళ్లపూడి సుబ్బారావు అనే వ్యక్తి నకిలీ పట్టాలు పుట్టించి తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపారు.దళితులకు చెందిన భూమిలో జెసిబిల సహాయంతో చెట్లు తొలగిస్తు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. సర్వే నంబర్ ఆర్.ఎస్ 32 కు సంబంధించిన 15 ఎకరాల భూమికి 1981 సంవత్సరం నుంచి మద్దూరి లంక గ్రామానికి చెందిన కప్పల సుదర్శన్ అనే వ్యక్తి పన్నులు చెల్లిస్తున్నారని వివరించారు.



దళితులకు చెందిన భూమిని అగ్రవర్ణాలకు చెందిన ముళ్ళపూడి సుబ్బారావు అనే వ్యక్తి అక్రమంగా అబ్జర్వ్ చేస్తున్నాడని అతని పై చర్యలు తీసుకొని దళితుల భూమిని దళితులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ కు, ఎం.ఆర్.ఓల దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా మద్దూరి లంక గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, దళితులు పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళన నిర్వహించారు.

### ఏసుప్రభు శిలువ ఘట్టలను

# రావి ఆకులపై చిత్రీకరణ

## విశేష ప్రతిభ కనబరిచిన కళాకారుడు సౌధాగర్

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రముఖ చిత్ర కళాకారుడు ఇందుగమెల్లి సౌధాగర్ గుడ్ ఫ్రైడే సందర్భంగా యేసుక్రీస్తు మానవాళి పాప విముక్తి కోసం సిలువపై అనుభవించిన శ్రమలను కళ్లకు కట్టేలా విశేష ప్రతిభను కనబరిచి 14 ఘట్టాలను 14 రావి ఆకులపై చిత్రించారు. మరియొక చిత్రం గా యేసు జననం నుండి మరణం వరకు అనగా పశువుల తొట్టిలో జన్మించిన శిశువు ఏడుపును,సిలువపై ప్రాణ త్యాగం చేసే ముందు క్రీస్తు అనుభవించిన వేదనను ఏకకాలంలో చూపిస్తూ అందరినీ ఆలోచింపజేస్తూ రూపుదిద్దుకుంది. ఈ సందర్భంగా చిత్ర కళాకారుడు మాట్లాడుతూ యేసు ప్రభువు మనవుల కోసం అనుభవించిన శ్రమలను నేటి తరానికి వినూత్నంగా చూపించాలనే ఉద్దేశంతో తాను ఈ రావి ఆకుల పై చిత్రాలను రూపొందించనని ఒక్కో ఆకుపై ఒక్కో ఘట్టాన్ని ఎంతో ఏకాగ్రతగా నాలుగు గంటల సమయంలో చిత్రీకరించనని తెలిపారు.ప్రకృతిని, దైవత్వాన్ని మేళవిస్తూ సౌధాగర్ చేసిన ఈ ప్రయత్నాన్ని పలువురు ఆధ్యాత్మిక వేత్తలు, కళాభిమానులు అభినందించారు.




# ఘనంగా ప్రారంభమైన పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ స్థానిక మోరంపూడి గ్రామ దేవత మాతృశ్రీ శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి 12వ సంవత్సర జాతర మహోత్సవాలు గురువారం ఉదయం ప్రారంభమయ్యాయి.గురువారం నుండి 6వ తారీకు వరకు వివిధ పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో జాతర మహోత్సవాలు జరగనున్నాయి. ప్రారంభోత్సవం సందర్భంగా తొలిత కలశ స్థాపన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గరగల కార్యక్రమాన్ని జరిగించారు.సాయంత్రం ఏడు గంటలకు భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ జాతర మహోత్సవాలలో స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటలకు పారాయణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ తెలియజేశారు. భక్తులు ఈ జాతర మహోత్సవాల్లో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని వారు కోరారు.

# అక్షర స్కూల్లో అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట గొల్లపుంత వెళ్లే రోడ్లో గల అక్షర స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. బాల బాలికలందరూ వేడుకగా గ్రాడ్యుయేషన్ డే లో గ్రాడ్యుయేట్లు సాంప్రదాయ టోపీలు, గౌన్లు ధరించి సందడి చేశారు. విద్యార్థులకు వారి కఠోర శ్రమ, అంకితభావానికి గుర్తింపుగా గ్రాడ్యుయేషన్ డేలను నిర్వహిస్తారు. గ్రాడ్యుయేషన్ డే ద్వారా విద్యార్థులు విద్యపై మరింత మక్కువ పెంచుకునేలా తోడ్పడుతుందని అలాంటి కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న అక్షర విద్యా సంస్థలను యాజమాన్యాన్ని పలువురు కొనియాడారు. అక్షర విద్యాసంస్థల్లో ఏ కార్యక్రమం చేసినా తమకు మద్దతు తెలిపే తల్లిదండ్రులకు స్కూల్ డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర విద్యాసంస్థల డైరెక్టర్లు వంక రాంబాబు, బొప్పన వెంకటరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బత్తుల వెంకటలక్ష్మి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం నాగంపల్లి గ్రామానికి చెందిన బిల్లకుర్తి ధనభవాని శంకర్‌కు అనారోగ్య రీత్యా వైద్య ఖర్చుల నిమిత్తం రాజానగరం నియోజక వర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ను సహాయం కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.5,00,000/ల ఎల్.ఓ. సిని వారి కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఏం అందం రా బాబు..!

## దేవకన్యలా మెరిసిన కామాక్షి భాస్కర్ల

కామాక్షి భాస్కర్ల.. విభిన్న పాత్రలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ అలరిస్తుంది ఈ అమ్మడు. ఈ చిన్నది తన అందం, అభినయంతో అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతుంది. అందంలోనూ అభినయంలోనూ ఈ చిన్నది మంచి మార్కులు కొట్టేసింది ఈ బ్యూటీ. చైనాలో ఎంబీబీఎస్ చదివి, అపోలో హాస్పిటల్‌లో కొంతకాలం డాక్టర్‌గా చేసింది చైనాలో ఎంబీబీఎస్ చదివి, అపోలో హాస్పిటల్‌లో కొంతకాలం డాక్టర్‌గా చేసింది ఆమె, తర్వాత సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. కామాక్షి తన నటనా జీవితాన్ని 2019లో ప్రియురాలు అనే సినిమాతో మొదలు పెట్టింది. అయితే, ఆమెకు నిజమైన గుర్తింపు 2021లో విడుదలైన మా ఊరి పొలిమేర చిత్రంతో వచ్చింది. ఈ సినిమాలో డీగ్లామర్ లుక్ లో అదరగొట్టింది. పొలిమేర 2లో లక్ష్మి పాత్రలో నటించి మరింత ప్రశంసలు అందుకుంది. ఈ వయ్యారి. ఈ చిత్రంలో ఆమె నటనకు గానూ 2024లో న్యూ ఢిల్లీలో జరిగిన 14వ దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటి అవార్డును గెలుచుకుంది. ఇటీవలే 12 ఎ రైల్వే కాలనీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయింది. యావరేజ్ టాక్ ను సొంతం చేసుకుంది. కానీ కామాక్షి నటనకు మంచి మార్కులు పడ్డాయి. కాగా సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్‌గా ఉంటుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఓ వైపు మోడ్రన్ డ్రస్సుల్లో అదరగొడుతూనే.. మరో వైపు చీరల్లో మెప్పిస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ చిన్నదాని ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.

### క్యూట్ స్మైల్‌తో కుర్రకారుని కట్టిపడేస్తున్న

# పాయల్ రాజ్ పుత్

పాయల్ రాజ్ పుత్.. తొలి సినిమాతోనే అందం, అభినయంతో పాటు రొమాంటిక్ సీన్స్ లోనూ నటించి మెప్పించింది ఈ అందాల భామ. ముఖ్యంగా కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చి డ్రీమ్ గర్ల్‌గా మారిపోయింది. కానీ ఆతర్వాత ఈ బ్యూటీ సినిమాల్లో బిజీ అవ్వలేకపోయింది. ఈ హాట్ బ్యూటీ తెలుగులో మొత్తం 12 సినిమాల్లో నటిస్తే కేవలం రెండు మాత్రమే హిట్టయ్యాయి. అయినా కూడా క్రేజ్ మాత్రం విపరీతంగా సొంతం చేసుకుంది. ఆర్‌ఎక్స్ 100 మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది ఈ అందాల భామ. ఆ సినిమాలో అదరగొట్టేసింది. తొలి సినిమాతోనే కుర్రాళ్ల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. అజయ్ భూపతి దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబట్టింది. అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసిన ఈ వయ్యారి.. తొలి చిత్రంలో ఓ రేంజ్ రొమాంటిక్ సన్నివేశాల్లో కనిపించింది ఈ వయ్యారి భామ. ఆతర్వాత వరుసగా ఎన్టీఆర్: కథానాయకుడు, =ణశలవ్, వెంకీమామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, మాయపేటిక, మంగళవారం వంటి చిత్రాల్లో నటించింది. నటనపరంగా ఈ ముద్దుగుమ్మకు మంచి మార్కులు పడ్డా కూడా హిట్స్ మాత్రం రాలేదు. దాంతో మెల్లగా అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ వైరలవుతున్నాయి. క్యూట్ స్మైల్ తో క్రేజీ ఫోజులిచ్చింది పాయల్. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం లెజెండ్ శరవణన్ తో కలిసి లీడర్ అనే సినిమా చేస్తుంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



### తొలుత బ్యాటర్లు, ఆతర్వాత బౌలర్లు..

# కేకేఆర్‌ను చిత్తు చేసిన హైదరాబాద్..

క్రీడా వాయిస్

ఐపీఎల్ ఏడవ మ్యాచ్‌లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఉత్కంఠ విజయం సాధించింది. హైదరాబాద్ అందించిన 227 పరుగుల టార్గెట్ ను కోల్‌కతా నైట్ రైడర్స్ చేరుకోలేక 170 పరుగుల లోపే ఆలౌట్ అయింది. దీంతో హైదరాబాద్ తొలి విజయం సాధించింది. ఐపీఎల్ ఏడవ మ్యాచ్‌లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఉత్కంఠ విజయం సాధించింది. హైదరాబాద్ అందించిన 227 పరుగుల టార్గెట్ ను కోల్‌కతా నైట్ రైడర్స్ చేరుకోలేకపోయింది. ఇషాన్ మలింగ ఒకే ఓవర్‌లో సునీల్ నరైన్, రమన్‌దీప్ సింగ్‌లను అవుట్ చేసి షాకిచ్చాడు. అంతకుముందు నితీష్ రెడ్డి రెండు ఓవర్లలో అనుకుల్ రాయ్, రింకు సింగ్‌లను అవుట్ చేశాడు. అంగ్‌క్రిష్ రఘువంశీ అర్ధశతకం సాధించి రనౌట్ అయ్యాడు. అతను 52 పరుగులు చేశాడు. కామెరాన్ గ్రీన్ రెండు పరుగులు చేసి పవర్‌ప్లే చివరి బంతికి రనౌట్ అయ్యాడు. ఫిన్ అలెన్ 28 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వెళ్లగా, హర్ష్ దుబే అతని వికెట్ తీశాడు. కెప్టెన్ అజింక్య రహానే కూడా ఐదవ ఓవర్‌లో క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. అంతకుముందు ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో టాస్ గెలిచిన కేకేఆర్ ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. పవర్‌ప్లేలో 84 పరుగులు చేసిన తర్వాత, ఎస్ఆర్‌హెచ్ 10 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయింది. హెన్రిచ్ క్లాసెన్ అర్ధశతకం సాధించి జట్టును 226 పరుగులకు చేర్చాడు. కోల్‌కతా తరఫున బ్లెస్సింగ్ ముజరబాని నాలుగు వికెట్లు పడగొట్టాడు.



**కోల్‌కతా నైట్ రైడర్స్ :** అజింక్యా రహానె(కెప్టెన్), కామెరాన్ గ్రీన్, అంగ్‌క్రిష్ రఘువంశీ(కీపర్), రింకు సింగ్, రమణదీప్ సింగ్, అనుకూల్ రాయ్, సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి, వైభవ్ అరోరా, కార్తీక్ త్యాగి, బ్లెస్సింగ్ ముజారబానీ.


**సన్‌రైజర్స్ హైదరాబాద్ :** అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాన్ కిషన్(కెప్టెన్/కీపర్), హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, సలీల్ అరోరా, హర్ష్ దూబే, శివంగ్ కుమార్, జయదేవ్ ఉనద్కత్, డేవిడ్ పేన్.

# ఎవర్రా ఈ ఎస్ఆర్‌హెచ్ కొత్త కుర్రాడు..

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరుగుతున్న కీలక పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. మధ్యప్రదేశ్‌కు చెందిన యువ లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ శివాంగ్ కుమార్‌ను తుది జట్టులోకి తీసుకుని ఐపీఎల్ అరంగేట్రం చేసే అవకాశం కల్పించింది. కేవలం రూ. 30 లక్షలకే దక్కిన ఈ కుర్రాడు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో భాగంగా గురువారం కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు మొదలైంది. ఈ మ్యాచ్ ద్వారా మధ్యప్రదేశ్‌కు చెందిన 23 ఏళ్ల శివాంగ్ కుమార్ ప్రతిష్ఠాత్మకమైన ఐపీఎల్ బరిలోకి దిగాడు. గత వేలంలో సన్‌రైజర్స్ యాజమాన్యం ఈ యువ ఆల్ రౌండర్‌ను అతని కనీస ధర రూ. 30 లక్షలకు సొంతం చేసుకుంది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన శివాంగ్, ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద లీగ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాడు.

**అత్యల్ప మ్యాచ్‌ల్లోనే అద్భుత ప్రతిభ..**

శివాంగ్ కుమార్ కెరీర్ గణాంకాలను పరిశీలిస్తే, అతను ఇప్పటివరకు దేశవాళీ క్రికెట్‌లో కేవలం ఏడు మ్యాచ్‌లు మాత్రమే



ఆడాడు. ఇందులో నాలుగు టీ20లు, మూడు లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఉన్నాయి. తక్కువ అవకాశాలు వచ్చినప్పటికీ, తనేంటో నిరూపించుకోవడంలో శివాంగ్ సఫలమయ్యాడు. ఈ ఏడాది జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటక వంటి బలమైన జట్టుపై 45 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అలాగే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బీహార్‌పై 25 పరుగులకే 3 వికెట్లు తీసి తన బౌలింగ్ పదును చూపించాడు.

**బ్యాటింగ్‌లోనూ సత్తా..**

శివాంగ్ కేవలం బౌలర్ మాత్రమే కాదు, అవసరమైనప్పుడు బ్యాట్‌తోనూ రాణించగల సత్తా ఉన్న ఆటగాడు. 2025-26 విజయ్ హజారే ట్రోఫీలో జార్ఖండ్ జట్టుపై కేవలం 69 బంతుల్లోనే 67 పరుగులు చేసి తనలోని బ్యాటింగ్ నైపుణ్యాన్ని బయటపెట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ వంటి జట్టులో ఇలాంటి యువ ఆల్ రౌండర్ ఉండటం జట్టు సమతూకానికి ఎంతో కీలకం కానుంది. లోయర్ ఆర్డర్‌లో వేగంగా పరుగులు సాధించడంలో శివాంగ్ కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.

**తండ్రి సలహాతో మారిన కెరీర్..**

మధ్యప్రదేశ్‌లోని రేవా ప్రాంతానికి చెందిన శివాంగ్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. రైల్వే శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్న తన తండ్రి పర్యవేక్షణలోనే శివాంగ్ క్రికెట్ పాఠాలు నేర్చుకున్నాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, శివాంగ్ మొదట కుడిచేతి వాటం బౌలర్‌గా కెరీర్ ప్రారంభించాడు. అయితే, తన తండ్రి ఇచ్చిన సలహా మేరకు ఎడమచేతి వాటం రిస్ట్ స్పిన్నర్‌గా మారాడు. నేడు అదే శైలి అతనికి ఐపీఎల్ వంటి పెద్ద వేదికపై అవకాశం కల్పించింది. ఒక లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ లభించడం ఏ జట్టుకైనా అదనపు బలమే. మరి ఈ సీజన్‌లో శివాంగ్ తన స్పిన్ మాయాజాలంతో ఎన్ని వికెట్లు తీస్తాడో వేచి చూడాలి.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com